సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
సోమవారం | 31 మార్చి 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 159
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

**అనుగ్రహం**
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం చైత్ర శుద్ధ విదియ మ.12.30, అశ్వని సా.5.04 వర్జ్యం ఉ.10.21 నుంచి 11.51 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.35 నుంచి 1.22 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.42 వరకు

## ఆధునిక 'అక్షయ వటవృక్షం' ఆర్ఎస్ఎస్

- దేశనిర్మాణం, సమాజ సేవ, సంస్కృతి పరిరక్షణలో సంస్థ
- విశిష్ట సేవలందిస్తున్న ఆర్ఎస్ఎస్ వాలంటీర్లు
- నాగపూర్‌లో మాధవ్ నేత్రాలయ ప్రీమియం సెంటర్‌కు శంకుస్థాపన చేసిన ప్రధాని


6 లో

### విశ్వ వ్యాప్తంగా ప్రతిబింబిస్తోన్న
# భారత సంస్కృతి

- మన్‌కీ బాత్ 120వ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని
- తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు
- ప్రజలనుద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోడీ

విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మన్‌కీ బాత్ 120వ కార్యక్రమంలో ప్రధాని ఈ పండుగ ప్రాముఖ్యాన్ని వివరించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి తనకు ఉగాది శుభాకాంక్షలు అందాయని తెలిపారు. భారత్‌లోని ఆయా పండుగల గురించి ఆయన ప్రసంగించారు. భారత్‌లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి ఆయా భాషల్లో నాకు శుభాకాంక్షలు అందాయి. బిహార్, బెంగాల్, తమిళనాడు, గుజరాత్ ఇలా ఎన్నో ప్రాంతాల నుంచి లేఖలు వచ్చాయి. ఈ రోజు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉగాది.. మహారాష్ట్రలో గుడి పద్వా పేరుతో నూతన సంవత్సరానికి ప్రజలు ఆహ్వానం పలుకుతున్నారు.


6 లో

### అన్ని రంగాల్లో దేశానికే
# ఆదర్శం తెలంగాణ

- దేశంలో తెలంగాణ ఓ వెలుగు వెలగాలి
- దేశంలో కొత్త నగరాల నిర్మాణం జరగాలి
- అందులో భాగంగానే ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి తెలంగాణ శ్రీకారం
- దేశంలో ఫుడ్ సెక్యూరిటీ యాక్టును తీసుకొచ్చి పేదల ఆకలి దూరం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం
- ఉగాది పచ్చడిలా తెలంగాణ బడ్జెట్
- విశ్వావసు నామ సంవత్సరం అందరి జీవితాల్లో సంతోషాలు, వెలుగులు నింపాలి
- ఈ ఏడాది ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాలి
- రవీంద్రభారతిలో ఉగాది వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపారు. విశ్వావసు నామ సంవత్సరం అందరి జీవితాల్లో సంతోషాలు, వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. తెలంగాణ భాషా సాంస్కృతిక, దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్, శంకరయ్య, మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.


3 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో
# పింక్ వైరస్

- ప్రస్తుతం కాంగ్రెస్ నేతలకు కరప్షన్ వైరస్!
- ఉగాది సందర్భంగా తెలుగు ప్రజలకు పండుగ శుభాకాంక్షలు
- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం ఆర్థిక ప్రగతిలో దూసుకుపోతోంది
- మోడీ చేస్తున్న కృషిలో అందరూ భాగస్వాములు కావాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్

కేంద్ర మంత్రి బండిసంజయ్ ఉగాది సందర్భంగా తెలుగు ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ లోని తన నివాసంలో కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం ఆర్థిక ప్రగతిలో దూసుకుపోతోందని, ప్రధాని చేస్తున్న కృషిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.


3 లో

### గ్రూప్-1 ఫలితాలు
# విడుదల



- గ్రూప్-1 పరీక్షల జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ విడుదల
- అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలు
- టాప్ వన్‌గా మహిళా అభ్యర్థి

వివరాలు-2లో

### కేబినెట్ విస్తరణకు
# రంగం సిద్ధం
### గవర్నర్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

- కాంగ్రెస్ హై కమాండ్ గ్రీన్ సిగ్నల్
- ఆరు మంత్రి పదవులు ఖాళీ భర్తీ చేసే అవకాశం
- చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, శ్రీహరి ముదిరాజ్,
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డిలకు అవకాశం

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావులతో కలిసి రాజ్ భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను కలిశారు.


3 లో

## అంతా ఇంతే!




ఎంచక్కా లావు బియ్యం అయితే నోటికి ఆనేది !

### బీసీ రిజర్వేషన్ల బిల్లును
## ఆమోదించే వరకు పోరాటం

- ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరుగర్జన మహా ధర్నాకు హాజరు కావాలి
- అఖిలపక్ష పార్టీలను కలిసి కోరిన శ్రీనివాస్ గౌడ్ బృందం


3 లో

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీల విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంట్లో ఆమోదించి బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని ఏప్రిల్ రెండవ తేదీన ఢిల్లీలో జరిగే బీసీల పోరు గర్జన సభకు అఖిలపక్ష పార్టీల నేతలు హాజరై బీసీలకు అండగా నిలబడాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆయా రాజకీయ పార్టీల నేతలను కలిసి కోరారు.

### పండుగలు మన దేశ
# సంస్కృతిలో భాగం

- సమాజ బాగు కోసం తపనపడే వ్యక్తి వెంకయ్యనాయుడు
- ట్రస్ట్ నడపడం అంటే సాధారణ విషయం కాదు
- స్వర్ణ భారత్ ట్రస్ట్ యువతలో స్ఫూర్తిని నింపుతోంది
- విలువలు లేనివారితో పోరాడుతున్నందుకు ఆవేదనగా ఉంది
- స్వర్ణభారత్ ట్రస్ట్ ఉగాది సంబరాల్లో పాల్గొన్న సీఎం

పండుగలు అనేవి మనదేశ సంస్కృతి, వారసత్వంలో భాగమని, ఏ దేశంలో లేని కళలు, సంప్రదాయాలు మన దేశంలోనే ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఇతర దేశాల వారు కూడా మన సంప్రదాయాలు, సంస్కృతులను పాటిస్తున్నారంటే అది మన దేశ గొప్పతనమని అన్నారు.


వివరాలు-7లో

### బడా వ్యాపారవేత్తలకు
# కోట్లలో రుణ మాఫీ


6 లో

- రూ.16 లక్షల కోట్లు మాఫీ
- దీంతో సంక్షోభంలో కూరుకున్న దేశం
- కేంద్రంపై రాహుల్ దాడి

ప్రతిపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ బీజేపీపై మరోసారి విరుచుకుపడ్డారు. బీజేపీ ప్రభుత్వ తీరువల్లే బ్యాంకింగ్ రంగం సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. క్రోనిజం, నిధుల దుర్వినియోగం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు.

సూర్య
హైదరాబాద్
సోమవారం
31 మార్చి 2025





## క్యాన్సర్ పేషెంట్ కోరికను నేరవేరుస్తున్న పాత్రికేయులు : హోమ్ మంత్రి అనిత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనితను దగ్గర నుండి చూడాలనే కోరికను ఓ క్యాన్సర్ పేషెంట్ కోరారు. క్యాన్సర్ తో బాధపడుతున్న ఆ పేషెంట్ కోరికను పాత్రికేయులు నెరవేర్చబోతున్నారు. గతంలో విశాఖ నగరంలో పనిచేసి, ప్రస్తుతం ఏ బి పి దేశం ఛానల్ శ్రీకాకుళం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పని చేస్తున్న ఆనంద్ సతీమణి లతశ్రీ క్యాన్సర్ తో బాధపడుతున్నారు. ఎనిమిదేళ్లుగా క్యాన్సర్ తో పోరాడుతున్న ఆమె పరిస్థితి ప్రస్తుతం కాస్తా విషమంగా ఉందని వైద్యులు చెప్పారు. ఆమె ఇటీవల తరచూ టీవీల్లో రాష్ట్ర హోం మంత్రి అనితను చూశారు. అసెంబ్లీ సమావేశాల్లోనూ, పలు సభలు సమావేశాల్లో మంత్రి మాట్లాడిన తీరు ఆమెను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో హోమ్ మంత్రి అనితను దగ్గర నుండి చూడాలనే కోరికను ఆమె భర్త ఆనంద్ కు ఆమె సైగల ద్వారా తెలియజేశారు. ఆనంద్ తన భార్య హోమ్ మంత్రిని చూడాలని కోరికను తన పూర్వ మిత్రుడు వి-డిజిటల్ న్యూస్ బ్యూరో చీఫ్ ఎమ్మెస్సార్ ప్రసాద్ నేతృత్వంలో నిర్వహిస్తున్న నగరంలో నేడు వాట్సాప్ గ్రూప్ లో సంప్రదించారు. తనకు హోమ్ మంత్రితో మాట్లాడే పరిచయం ఉన్న మరింత సాయం కోరుతూ ఎమ్మెస్సార్ ప్రసాద్ తో మాట్లాడి తన భార్య పరిస్థితి వివరించారు. అయితే ఈ విషయం హోమ్ మంత్రి పిఆర్ఓ బంగారు చిట్టీ కి ఎమ్మెస్సార్ ప్రసాద్ తెలుపగా హోమ్ మంత్రి అసెంబ్లీ సమావేశంలో ఉన్నారని తెలిపారు. కానీ లతశ్రీ ఆరోగ్యం బాగోలేని కారణంగా ఎమ్మెస్సార్ ప్రసాద్ ఆనంద్ సతీమణి ఆరోగ్య సమస్య, ఆమె కోరికను ఆంధ్ర ప్రదేశ్ సెక్రటేరియట్ లో కార్యక్రమాలను కవర్ చేసే టీవీ9 ఛానల్ అసోసియేట్ ఎడిటర్ ఈశ్వర్ కి తెలియజేయ్యడంతో పాటు, ఏబీఎన్ విశాఖ రీజనల్ కోఆర్డినేటర్ ఎరుక నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. వారి సమిష్టి కృషి ఫలితంగా కోరిక నెరవేరబోతుంది. ఎమ్మెస్సార్ ప్రసాద్, ఈశ్వర్, ఎరుకు నాయుడు తరచూ అదేపనిగా ఈ విషయాన్ని హోం మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో హోం మంత్రి అనిత శ్రీకాకుళం జిల్లాకు రాబోతున్నారు.

# పేదరికం లేని సమాజమే నా జీవితాశయం



- గత ప్రభుత్వంలో అందరికీ అవమానాలే... ఇక వచ్చే ఐదేళ్లూ అందరికీ రాజపూజ్యం
- ఈ ఉగాది తెలుగువారి జీవితాల్లో వెలుగులు నింపాలి
- తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో పాల్గొన్న సీఎం
- వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి కళారత్న, ఉగాది అవార్డుల ప్రదానం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి, మార్చి 30 : పేదరికం లేని సమాజమే తన జీవితాశయమని అందులో భాగంగానే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు తేవాలని, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. తొలుత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పద్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ నిర్వహించిన పంచాంగ శ్రవణంలో చంద్రబాబు పాల్గొన్నారు. టీటీడీ పంచాంగం సహా వ్యవసాయ శాఖ, ఉద్యానశాఖ పంచాంగాలను సీఎం ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ వార్షిక ఉత్సవాల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

**మన సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవి :**

భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవి. చరిత్రను మర్చిపోతే మనం ఉనికి కోల్పోతాం. ఉగాది అంటే మనకు గుర్తొచ్చేది పచ్చడి, పంచాంగ శ్రవణం. షడ్రుచుల మేళవింపు ఉగాది పచ్చడి. నాకు ఇంకా గుర్తుంది. చిన్న వయసులో రచ్చబండపై గ్రామస్తులంతా కూర్చుని ఉగాది శ్రవణం వినేవాళ్లం. మన సంప్రదాయాలు మరిచిపోకూడదనే ఉద్దేశంతో తెలుగు భాష, కళలకు ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో ఆనాడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీ పక్కన అవధాన కేంద్రం , అన్నమయ్య క్షేత్రం, శిల్ప కళా వేదిక ఏర్పాటు చేశాం. ఢిల్లీ ఏపీ భవన్, చెన్నై పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్‌లో ప్రభుత్వం తరవున ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నాం.

**నూతన ఆవిష్కరణలు తప్పనిసరి :**

ప్రపంచం వేగంగా మారుతోంది. ఈ పోటీ ప్రపంచంలో నూతన ఆవిష్కరణలు జరుగుతూనే ఉండాలి. ప్రతి ఒక్కరూ హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేయాలి. కేవలం 25 ఏళ్లలోనే అమెరికన్ల కంటే రెండింతలు ఆదాయం సంపాదించింది మన తెలుగువారే అయినందుకు నాకు గర్వంగా ఉంది. నేనూ, ప్రధాని మోదీ, మిత్రులు పవన్ కల్యాణ్ ఆలోచించేంది ఒకటే. మన రాష్ట్రం, దేశం బాగుండాలని. ప్రపంచంలో మనదేశం అగ్రస్థానంలో ఉంటే, దేశాన్ని నడిపించే శక్తి తెలుగుజాతికి ఇవ్వాలని ఆ భగవంతుణ్ని కోరకుంటున్నాను.

**గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం కళ తప్పింది :**

గత ప్రభుత్వ పాలనలో ఆ ఐదేళ్లూ రాష్ట్రం కళ తప్పింది. అందరం కూర్చుని సంతోషంగా మాట్లాడుకునే పరిస్థితి లేదు. గడిచిన ప్రభుత్వం సృష్టించిన సమస్యలు నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఏనాడు చూడలేదు. అన్నీ చిక్కుముడులే. ఒక్కో చిక్కుముడిని విడదీస్తూ వ్యవస్థను సరిచేస్తున్నాం. ఈ ఏడాది రూ. 3.22 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టాం. ప్రజల ఆదాయం పెరగాలి. తద్వారా జీవన ప్రమాణాలు పెరిగి అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలి.

**టెక్నాలజీని యువత అందిపుచ్చుకోవాలి :**

ఆనాడు నేను హైటెక్ సిటీ నిర్మించాను. ఐటీని ప్రమోట్ చేశాను. దీంతో వేలాది మంది ఐటీ నిపుణులు పుట్టుకొచ్చారు. వారంతా దేశ, విదేశాల్లో ఆర్థికంగా స్థిరపడ్డారు. వారి తల్లిదండ్రులు సంతోషంగా ఉన్నారు. నాడు ఐటీ ప్రమోట్ చేశాను. నేను ఏఐ, క్వాంటమ్ వ్యాలీ గురించి మాట్లాడుతున్నాను. అలాగే ఆనాడు నేను సెల్ ఫోన్లను ప్రమోట్ చేస్తే దాన్ని కూడా కొందరు ఎగతాళి చేశారు. ఈరోజు సెల్ ఫోన్ లేకపోతే మనం ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉంది. అయితే సెల్ ఫోన్‌ను సక్రమంగా వినియోగించుకుంటే జీవితంలో అనూహ్య మార్పులు వస్తాయి. వ్యసనంగా మారితే మాత్రం సమస్యలు వస్తాయి.

**పేద్రిక లేని రాష్ట్రమే లక్ష్యం-అందుకే పీ4 :**

సంపద కొందరికే పరిమితం కాకూడదు. ప్రతి ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందినప్పుడు సమసమాజ స్థాపన సాధ్యమవుతుంది. ఎన్టీఆర్, మహాత్మాగాంధీ, అంబేద్కర్ సహా ఎవరూ పుట్టుకతోనే గొప్పవారిగా పుట్టలేదు. వచ్చిన అవకాశాలను ఉపయోగించుకుని మహోన్నత వ్యక్తులుగా ఎదిగారు. నేడు ఉగాది పర్వదినాన మార్గదర్శి- బంగారు కుటుంబం జీరో పావర్టీ-పీ4కు శ్రీకారం చుట్టాను. సంపన్నులు పేదలను ఆదుకోవాలి. వారిని ఆర్థికంగా పైకి తేవాలి. అందరికీ విద్య, వైద్యం అందాలి. స్మాజంలో ఉన్న స్థానంలోని 10 శాతం మంది... స్మాజంలో అట్టుగున ఉన్న 20 శాతం పేద కుటుంబాల్ను ఆదుకుని వారి ఆర్థిక అభ్యున్నతికి స్వచ్ఛందంగా ముందుకువచ్చి సహకరించాలి. దాతృత్వంలో మన తెలుగువాళ్లు ప్రపంచానికే ఆదర్శం కావాలి.

**పీపుల్ ఫస్ట్ మా నినాదం :**

ఈ 9 నెలల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా పీపుల్స్ ఫస్ట్ నినాదంతోనే పాలన సాగిస్తున్నాం. ఓవైపు సంక్షేమం, అభివృద్ధి అందిస్తూనే మరోవైపు రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తున్నాం. గతంలో నేను ప్రజల వద్దకు పాలన ప్రవేశపెట్టాను. ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చి ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు.

**ఉగాది పురస్కారాలు :**

నాగఫణి శర్మను 30 ఏళ్లుగా చూస్తున్నానని... అయితే ఆయనలో ఎలాంటి మార్పు రాలేదని ముఖ్యమంత్రి అన్నారు. వారి సేవలను గుర్తించి పద్మశ్రీ ఇవ్వడం మన తెలుగువారు అందరికీ గర్వకారణమని చెప్పారు. ఉగాది ఉత్సవాల సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డుల ప్రదానం జరిగింది. 86 మందికి కళారత్న అవార్డులు, 116 మంది ఉగాది అవార్డులు అందుకున్నారు.





## ఉగాది రోజు పేదలకు సాయంపై సీఎం చంద్రబాబు నిర్ణయం



అమరావతి, మార్చి 30 : పేదలకు సాయం అందించేందుకు ఉగాది రోజున సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలను ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి ఫైలుపై తొలి సంతకం చేశారు. రూ.38 కోట్లు విడుదలకు ఆమోదం తెలిపారు. దీంతో 3,456 మంది పేదలకు లబ్ధి కలుగనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటివరకు 23,418 మంది పేదలకు రూ.281.38 కోట్లను ప్రభుత్వం అందించింది.

## విశాఖ క్రికెట్ స్టేడియానికి చేరుకున్న మంత్రి లోకేష్, ఐసీసీ చైర్మన్ జైషా



అమరావతి, మార్చి 30 : అంతకుముందు విశాఖ క్రికెట్ స్టేడియానికి చేరుకున్న మంత్రి లోకేష్, ఐసీసీ చైర్మన్ జైషా, బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీలకు ఘనస్వాగతం పలికిన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, ఇతర సభ్యులు మంత్రి లోకేష్ ను శాలువాతో సత్కరించిన ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, మొమెంటో బహూకరణ అనంతరం స్టేడియం వునరుద్ధరణ, ఆధునీకరణను పురస్కరించుకుని ఐసీసీ ఛైర్మన్ జైషా, బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ, ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని చిన్నితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి లోకేష్ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ ఎంపీ శ్రీ భరత్, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, మాజీ క్రికెటర్ చాముండేశ్వరినాథ్, బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్, ఏసీఏ సెక్రటరీ సానా సతీష్, ట్రెజరర్ దండమూడి శ్రీనివాస్, ఇతర ఏసీఈ అపెక్స్ మెంబర్స్ అంతకుముందు విశాఖ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, ఐసీసీ ఛైర్మన్ జైషాకు ఘనస్వాగతం పలికిన టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు

## బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఉగాది వేడుకలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బిజెపి రాష్ట్ర కార్యాలయం లో ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించారు. చిన్నారులునృత్యాలాపనతో కార్యక్రమం ప్రారంభం అయింది. శ్రీ మార్తిశివరామ యజ్ఞ నారాయణ శర్మ పంచాంగ శ్రవణం చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్తితి గతులు వివరించారు. అనంతరం రాసుల ఫలితాలు ఈసంవత్సరం ఎలా ఉంటాయి అన్నది వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ ఉగాది తెలుగువారి పండుగ. ఉగాదితో కొత్త సంవత్సరం ప్రారంభం అవుతుంది. మన పూర్వికులు ఆనాడే కాలగమనాన్ని గుర్తించి సమయ విభజన చేసారు అన్నది ఉగాది పంచాంగ శ్రవణం ద్వారా అర్థం అవుతోంది. అందువల్ల ఉగాది ప్రపంచానికి విజ్ఞాన శాస్త్రం అందిస్తోంది అన్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి, రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ లు నాలుగు విభాగాలు కు చెందిన వారికి బిజెపి రాష్ట్ర శాఖ నుండి ఉగాది పురస్కారాలు అందించారు. తెలుగు భాషా పండితులు నాగరాజు, పాత్రికేయ రంగం నుండి శ్రీశైలం రమేష్ బాబు, సేవ రంగం నుండి అమ్మాసేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆర్ మాధవ్, యోగా రంగం నుండి మున్సిపల్ స్టేడియంలో యోగా గురువు కె శ్రీనివాస్ లకు ఉగాది పురస్కారాలు అందుకున్నారు.

## ఏఐ స్టార్టప్‌ను నెలకొల్పి స్ఫూర్తిగా నిలిచావు

- దివ్యాంగ విద్యార్థి రఘునాథరెడ్డిని అభినందించిన మంత్రి
- మంత్రి చొరవతో గతంలో ఎన్ఐటీ కాలికట్‌లో సీటు పొందిన విద్యార్థి
- ఇంటర్ ధృవపత్రంలో తప్పును సరిదిద్ది గతంలో 25 మంది దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్ కాపాడిన మంత్రి లోకేష్



అమరావతిః విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో గతంలో ఎన్ఐటీ కాలికట్ లో సీటు పొందిన దివ్యాంగ విద్యార్థి సి.రఘునాథరెడ్డి ఏఐ స్టార్టప్ ను నెలకొల్పి పలువురికి స్ఫూర్తిగా నిలిచాడు. గతేడాది జులైలో దేశవ్యాప్తంగా వివిధ ప్రముఖ విద్యాసంస్థల్లో సీట్లు పొందిన దివ్యాంగ విద్యార్థులకు ఇంటర్మీడియట్ బోర్డు సర్టిఫికెట్ అప్ లోడ్ విషయంలో సమస్య ఎదురైంది. సదరు సమస్యను వాట్సాప్ ద్వారా మంత్రి లోకేష్ దృష్టికి తీసుకురావడంతో మెరుపు వేగంతో స్పందించారు. దివ్యాంగ విద్యార్థుల సమస్య పరిష్కారానికి ప్రత్యేక జీవో విడుదల చేసి 25 మంది విద్యార్థుల భవిష్యత్ ను కాపాడారు. దీంతో వారంతా పేరెన్నికగన్న ఐఐటీ, ఎన్ఐటీ వంటి జాతీయస్థాయి ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశం పొందారు. తమకు అండగా నిలిచిన మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి చొరవతో విజయవాడకు చెందిన సి.రఘునాథరెడ్డి ఎన్ఐటీ కాలికట్ లో సీటు పొందాడు. తన ప్రతిభతో ఇటీవల విద్యార్థుల్లో నైపుణ్యం, నెట్ వర్కింగ్ సామర్థ్యాల పెంపునకు ఎన్ఐటీ స్టార్టప్ ఇంక్యుబేటర్ ప్రోత్సాహంతో ఏఐ స్టార్టప్ ను నెలకొల్పాడు. గతంలో మంత్రి లోకేష్ గారు ఇచ్చిన సహకారం, మార్గదర్శకం వల్లే రాణించగలగుతున్నానని రఘునాథరెడ్డి ఎక్స్ ద్వారా కృతజ్ఞతలు తెలిపాడు. రఘునాథరెడ్డి ట్వీట్ పై స్పందించిన మంత్రి నారా లోకేష్.. మీ ప్రయాణం నిజంగా స్ఫూర్తిదాయకమన్నారు. మీ విజయంలో నేను చిన్న పాత్ర పోషించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఏఐ స్టార్టప్ ను నెలకొల్పిన రఘునాథరెడ్డిని, బ్రా ఎండాన్ని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## కుప్పంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో నారా భువనేశ్వరి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సామాజిక న్యాయం టీడీపీతోనే సాధ్యమని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం లో ఆమె 4 రోజుల పర్యటన శనివారం ముగిసింది. శనివారం కుప్పంలో నిర్వహించిన టీడీపీ ఆవిర్భావ దినోత్సవం లో ఆమె పాల్గొని పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా పేదలకు తోపుడు బండ్లు, మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. షాహీ గార్మెంట్స్‌లో మహిళా కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ప్రజలే దేవుళ్లు-సమాజమే దేవాలయం అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు సంక్షేమాన్ని, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ప్రభుత్వపరంగా, రాజకీయ నాయకుడిగా ఆయన సాధిస్తున్న విజయాలకు కార్యకర్తల అండదండలే కారణమన్నారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ డెవల్‌పమెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి ఇప్పటి దాకా 7,531 మందికి శిక్షణ ఇవ్వడంతోపాటు 2500 మందికి ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. కుప్పం లో 150 మంది మహిళలకు టైలరింగ్, జ్యూట్ బ్యాగ్ తయారీ, సిల్క్ దారాలతో గాజుల తయారీ, చికన్‌కారీ ఎంబ్రాయిడరీ తదితర శిక్షణ ఇస్తున్న ట్లు తెలిపారు.



ఉగాది పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు వేద పండితులు ఆశీర్వచనం అందించారు. తిరుమల తిరుపతి దేవస్థానం, విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి, అమ్మవార్ల ప్రసాదాన్ని అర్చకులు సీఎం చంద్రబాబుకు అందించి ఆశీర్వదించారు.

## విద్యుత్తు పంపిణీ సంస్థలను బలోపేతం చేయాలి

### మంత్రి గొట్టిపాటి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వినియోగదారుడి సంతృప్తిని లక్ష్యంగా చేసుకుని విద్యుత్తు పంపిణీ సంస్థ(డిస్కమ్)లను బలోపేతం చేసేలా సహకారం అందించాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కేంద్రాన్ని కోరారు. అన్ని రాష్ట్రాల్లోనూ డిస్కమ్‌లు నష్టాల్లో నడుస్తున్న ందున వినియోగదారుడికి సరసమైన ధరల్లో సేవలు అందించడంలో సంస్థలు విఫలమవుతున్నామని తెలిపారు. విద్యుత్తు లైన్లను ఎప్పటికప్పుడు మార్పులు చేయాల్సి ఉందని, కానీ, అలా చేయక పోవడం వల్ల విద్యుదాఘాతాలతో మృతి చెందుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగిపోతో ందన్నారు. ఈ మేరకు డిస్కమ్‌ల బలోపేతంపై కేంద్ర ఇంధన శాఖ మంత్రి శ్రీపాద యశోనాయక్ అధ్యక్ష తన ఏర్పాటైన కమిటీకి మంత్రి విన్నవించారు. ఈ కమిటీలో పలు రాష్ట్రాల విద్యుత్తు శాఖ మంత్రులు సభ్యులుగా ఉన్నారు. ఇప్పటికే రెండు దఫాలుగా సమావేశమైన ఈ కమిటీ శనివారం ఉత్తరప్రదేశ్ రాజధాని లఖ్‌నవ్‌లో మరోసారి భేటీ అయింది. ఈ సమావేశానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. సమా వేశంలో గొట్టిపాటి పలు అంశాలను ప్రస్తావిం చారు. కేంద్ర సహకారంతో రీవాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ సిస్టమ్(ఆర్‌డీఎస్ఎస్) కింద డిస్కమ్‌ల స్వయం సమృద్ధికి చర్యలు చేపడుతున్నా.. మౌలిక సదుపాయాల కోసం భారీగా అప్పులు చేయాల్సి వస్తోంది. ఏపీలో 3 డిస్కమ్‌లకు రూ.62,000 కోట్ల మేర అప్పులు ఉన్నాయి. డిస్కమ్‌లు.. నిర్వహణ కోసం ఆర్థిక సంస్థల నుంచి అధిక వడ్డీకి రుణాలు తీసుకుంటు న్నాయి. వడ్డీలు చెల్లించలేక.. వాయిదాలు కట్టేందుకే మళ్లీ అప్పులు చేయాల్సి వస్తోంది. దీంతో డిస్కమ్‌లు ఆర్థికంగా చితికిపోతున్నాయి. డిస్కమ్‌లకు తక్కువ వడ్డీకి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లాంటి సంస్థలు రుణాలు ఇచ్చేలా కేంద్రం ఆదేశించాలి. పాతకాలంనాటి ట్రాన్స్‌మిషన్ విధానాల వల్ల రైతులు, సామాన్యులు విద్యు దాఘాతంతో చనిపోతున్నారు. వీటి నివారణకు ఎప్పటికప్పుడు ట్రాన్స్‌మిషన్ వైర్లు మార్చాలి. విద్యుత్ స్తంభాలు, ఇతర పరికరాల విషయంలో అత్యాధునిక సాంకేతిక నైపుణ్యం వినియోగించాలి. రాష్ట్రాలకు మళ్లీ ఉదయ్ కింద సహకారాన్ని అందించాలి. వ్యవసాయ క్షేత్రాల్లో తరచూ ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలు జరుగుతున్నాయి. కొత్తవి బిగించేందుకు సరళీకృత విధానాలు అమలు చేయాలి.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు



అమరావతి, మార్చి 30 : టీడీపీ కేంద్ర కార్యాలయంలో సిద్ధాంతి మాచిరాజు వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతీయ సాంప్రదాయం ప్రకారం చైత్ర శుద్ధ పాడ్యమి నాడు అనగా ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణైతికంగా చెప్పబడింది. తెలుగు ప్రజలకు ముఖ్య పండుగల్లో ఉగాది మొదటి పండుగ. ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి కొత్తగా పనులకు శ్రీకారం చుడతారు. షడ్రుచుల సమ్మేళనం(తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు) అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి మహా ప్రసాదం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్టసుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది. ఈ సందర్భంగా ఉగాది వేడుకల్లో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ.. తెలుగు కొత్త సంవత్సరం ప్రారంభం ఉగాది నుండి కష్టాలు, కన్నీళ్లు, సమస్యలు దూరమై రాష్ట్ర ప్రజలు సుఖంగా ఉండాలని.. ఆరోగ్యవంతమైన జీవితాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ ముందుకు సాగాలని.. అలాగే ప్రజా సంక్షేమానికి ప్రజలకోసం అహర్నిశలు పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నేత నారా లోకేష్ లకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలను అందించి వారు నిత్యం ప్రజా సేవకు పాటుపడేలా ఆ దైవం ఆశీస్సులు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న నేతలు: టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, ఎమ్మెల్సీ ఆలపాటి రాంజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, టీడీపీ సీనియర్ నాయకులు రమణ, బ్రాహ్మణ సాధికారసమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు, ధామోదర్, తదితరులు పాల్గొన్నారు.

## విడుదల కాని ఉత్తర్వులు

### అయినకాడికి అమ్ముకొని నష్టపోతున్న మిర్చి రైతులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గుంటూరు యార్డులో మిర్చి ధరలు మరింత తగ్గాయి. అయినకాడికి అమ్ముకుని ఉసూరు మంటూ రైతులు ఇంటి బాటపడుతున్నారు. గత మూడు నెలలుగా ధరలు తగ్గిన నేపథ్యంలో మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పథకం (ఎంఐఎస్) ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన ప్యాకేజి రైతులకు ఇప్పటి వరకు అందలేదు. క్వింటాలు మిర్చి ధర రూ.11,781 కన్నా తగ్గితే కేంద్రం సాయం చేస్తుందని గత నెల 22న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి. నెల రోజులుపైగా గడిచినా ఇందుకు సంబంధించిన విధివిధానాలు నేటికీ విడుదల కాలేదు. దీంతో, ఒక్క రైతుకు కూడా ఎంఐఎస్ అందలేదు. గత నెల రోజులుగా మిర్చి రైతులకు క్వింటాలుకు కనిష్టంగా రూ.9 వేలు, గరిష్టంగా రూ.13 వేలు లభిస్తోంది. గత నెల చివరి వారంలో స్వల్పంగా ధర పెరిగినా గత 15 రోజుల నుంచి ధర మరింత దిగజారింది. మిర్చి యార్డుకు రోజుకు లక్ష టిక్కిలకుపైగా సరుకు వస్తోంది. ఇందులో 80 నుంచి 90 శాతం సరుకుకు క్వింటాలుకు గరిష్ట ధర రూ.9 వేలు మాత్రమే వస్తోంది. పది నుంచి 20 శాతం సరుకుకు మాత్రమే రూ.13 వేల వరకు ధర పలుకుతోంది. అధికారులు మాత్రం కనిష్ట ధర రూ.9 వేలు తగ్గడం లేదని, గరిష్ట ధర రూ.13 వేల నుంచి రూ.14 వేల వరకు వస్తోందని ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నారు. దీంతో, ప్రభుత్వం తాము ప్రకటించిన ధర కన్నా 10 నుంచి 15 శాతం ఎక్కువ ధర వస్తుందని, అందువల్ల మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం అమలు చేయాల్సిన అవసరం లేదని భావిస్తోందని సమాచారం. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.11,781 కన్నా ధర తగ్గితే సంబంధిత తేడా సొమ్ము ఇస్తామని చెబుతున్నా ఇందుకు సంబంధించి ఎవరికి పరిహారం ఇవ్వాలి? దీనికి అర్హులు ఎవ్వరు అనే విషయంపై ఇంతవరకు అధికారుల వద్ద గణాంకాలు లేవు. ప్రధానంగా ఇ-క్రాప్ నమోదు చేసుకున్న రైతులు చాలా తక్కువగా ఉన్నారని చెబుతున్నారు. అంతేగాక మిర్చి సాగులో కౌలు రైతులు ఎక్కువగా ఉండడంతో వారికి ఇ-క్రాప్ నమోదు కాకపోవడం వల్ల వాస్తవ సాగుదారుడికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం వచ్చే సూచనలు కన్పించడం లేదు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్లో అన్ని పంటలకూ కలిపి ధరల స్థిరీకరణ నిధి రూ.300 కోట్లు మాత్రమే కేటాయించారు.

## దిగుబడులపై తీవ్ర ప్రభావం

- దెబ్బతీసిన మంగు, నల్ల తామర, పేను కొరుకుడు
- పంటను రక్షించుకునే ప్రయత్నాల్లో రైతులు
- కాయలకు కవర్లు తొడిగి.. రక్షణ కోసం పాట్లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మధుర ఫలం.. మామిడిని ఈ ఏడాది తెగుళ్లు బాగా దెబ్బతీశాయి. దీంతో ధర బాగున్నా.. దిగుబడి పెద్దగా లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది మార్చి రెండోవారం వరకు తెల్లవారుజామున మంచు కురవడంతో పండ్లకు మంగు ఏర్పడింది. ఇంకోవైపు తామర పురుగు దాడి చేస్తోంది. మిర్చి సాగైన ప్రాంతాల్లో ఉన్న మామిడి తోటలను నల్ల తామర పురుగు ఆశిస్తోంది. ఏలూరు, ఎన్టీఆర్, ప్రకాశం, కడప, శ్రీసత్యసాయి జిల్లాల్లో నల్ల తామర ప్రభావం ఉందని చెబుతున్నారు. పేను కొరుకుడు విపరీతంగా రావడంతో రైతులు రసాయనాలు పిచికారి చేస్తున్నారు. ఈ ఏడాది పూత బాగా వచ్చినా.. చీడపీడలతో దిగుబడి తగ్గుతుందని చెబుతున్నారు. దిగుబడి తగ్గిపోతున్న నేపథ్యంలో మామిడి ఈ ఏడాది బాగాగిరాకీ పెరిగే పరిస్థితి ఉంది. కొన్ని జిల్లాల్లో చీడపీడలతో కాపు తగ్గినా.. మరికొన్ని జిల్లాల్లో పంట బాగుండటం, మరోవైపు ఎగుమతి ఆర్డర్లు మెరుగుపడటం వల్ల మామిడి ధరలు బాగానేఉన్నాయి. మొదటి కోతకు ధర బాగున్నా.. ఇప్పుడు ధర తక్కువ పలుకుతోంది. అయితే కాపు చివరి కొచ్చేసరికి మళ్లీ ధరలు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇప్పటికే రైతులు ఒక విడత కాయల్ని కోసి అమ్మేశారు. రెండో విడత కోతకు సిద్ధమౌతున్నారు. అత్యంత నాణ్యమైన పండ్లను రైతులు బయ్యర్ల ద్వారా ఎగుమతిదారులకు విక్రయిస్తుండగా, తక్కువ రకం పంటను స్థానిక మండీల్లో మధ్యవర్తులకు అమ్ముకుంటున్నారు. గత నెలలో బంగినపల్లి మామిడి టన్ను రూ.లక్ష దాకా పలికింది. పంట మార్కెట్‌కు వస్తుండటంతో ధర తగ్గింది. ఇప్పుడు టన్ను రూ.30వేల నుంచి రూ.60వేల దాకా పలుకుతోంది. అయినా నాణ్యత, సైజును బట్టి ధరలు పలికే అవకాశాలున్నాయని చెప్తున్నారు. కాయలకు కవర్లు తొడిగి, రైతులు పంట నాణ్యత పెంచుతున్నారు. నాణ్యమైన పండ్లను దేశ, విదేశాలకు ఎగుమతి చేయడానికి ఉద్యాన శాఖ రైతులకు ఊతమిస్తోంది. ప్రస్తుత ప్రభుత్వం ఈ ఏడాది మామిడి పంటకు బీమా వర్తింపజేయడం, ఉద్యాన శాఖ ద్వారా రాయితీలిచ్చి ప్రోత్సహించడం రైతులకు కలిసివస్తోంది. సాధారణంగా హెక్టారుకు 9నుంచి12 టన్నుల మామిడి దిగుబడి వస్తుంది. ఈ ఏడాది 40 లక్షల టన్నుల దిగుబడి అంచనాగా ఉంది. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, కాకినాడ, అనకాపల్లి, విజయనగరం, నెల్లూరు జిల్లాల్లో పంట ఓ మోస్తరుగా ఉంది.



# గ్రూప్-1 పరీక్షల జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ విడుదల

**అధికారిక వెబ్సైట్లో ఫలితాలు    టాప్ వన్గా మహిళా అభ్యర్థి**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పరీక్షల జనరల్ ర్యాంకింగ్ లిస్టు విడుదల చేసింది. ఫలితాలను అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉంచినట్లు కమిషన్ వెల్లడించింది. గ్రూప్-1 పరీక్షలకు హాజరైన అభ్యర్థులు తమ ర్యాంకును అధికారిక వెబ్సైట్లో చెక్ చేసుకోవచ్చు. గ్రూప్ వన్ లో టాప్ మార్కు 550గా కమిషన్ నిర్ధారించింది. మహిళా అభ్యర్థి టాప్ వన్లో నిలిచింది. 52 మంది 500 కు పైగా మార్కు లు సాధించారు. తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ తీవ్రంగా ఉంటున్న నేపథ్యంలో, గ్రూప్-1 ఫలితాలు చాలా మందిలో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.
ఈసారి ఎక్కువ మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. కాగా.. 563 గ్రూప్-1 పోస్ట్ ల భర్తీకి నియామక పరీక్ష నిర్వహించింది. 10%వ్ర% మార్చిన మార్క్ ను అభ్యర్థుల లాగిన్ ఐడీలకు పంపింది టీజీఎస్పీఎస్సీ. వచ్చిన మార్క్ లపై అభ్యంతరాలు ఉంటే రికౌంటింగ్ కి అవకాశం ఇచ్చింది. ఈ నెల 24 వరకు రీ కౌంటింగ్ కు అవకాశం ఇచ్చింది. రీ కౌంటింగ్ ప్రక్రియ పూర్తి కావడంతో ఈ రోజు జనరల్ ర్యాంకింగ్ లిస్టు విడుదల చేసింది

## కేటీఆర్‌తో మహేశ్ బిగాల భేటీ

**వివిధ దేశాల్లో రజతోత్సవ నిర్వహణపై చర్చ**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఉగాది వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ ఎన్నారై కోఆర్డినేటర్ మహేశ్ బిగాల హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఎన్నారైల తరపున ఆయన ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు విషయాలపై చర్చలు జరిపారు. 14 ఏండ్ల ఉద్యమ ప్రస్థానం, పదేండ్ల పాలన మేళవింపు, ఏడాదిన్నరగా మళ్లీ ఉమ్మడి పాలన నాటి ఆనవాళ్ల నడుమ తెలంగాణ ప్రజల గుండెచప్పుడుగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవంపై చర్చించారు. అనంతరం మహేశ్ బిగాల మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ 25 ఏండ్ల ప్రస్థానం సందర్భంగా ఏప్రిల్ 27న నిర్వహించే రజతోత్సవానికి వివిధ దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. అలాగే ఈ సంవత్సర కాలంలో వివిధ దేశాల్లో రజతోత్సవ వేడుకలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. వివిధ దేశాల్లో నిర్వహించే ఈ వేడుకలకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు పాల్గొంటారని చెప్పారు. రాబోయే రోజుల్లో అన్ని వివరాలను ప్రకటిస్తామన్నారు

**ఆ పరిస్థితులు మారిపోయాయి..**

## లైట్ తీసుకోవద్దు

**మాజీ మంత్రి హరీష్ రావు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేవాలయ ఉద్యోగులకు ప్రతినెల ఒకటో తేదీన ప్రభుత్వ ఖజానా నుంచి కేసీఆర్ జీతాలు అందించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్రావు చెప్పారు. ఎమ్మెల్యేగా సిద్దిపేటలో బ్రాహ్మణ పరిషత్ భవనాన్ని, సీఎంగా దేశంలోనే మొట్ట మొదటి సారిగా బ్రాహ్మణ కార్పొరేషన్ను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ది అని హరీశ్రావు చెప్పారు. మన ఆచార సంప్రదాయాలను కాపాడుకోవాలని ముందు తరాలకు అందించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్రావు తెలిపారు. ఆదివారం నాడు సిద్దిపేట బ్రాహ్మణ సంక్షేమ పరిషత్లో శ్రీ విశ్వావసు నామ తెలుగు నూతన సంవత్సర ఉగాది ఉత్సవం పంచాంగ శ్రవణంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్రావు మాట్లాడారు. విశ్వావసు నామ సంవత్సరం సిద్దిపేట, రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో క్షేమంగా ఉండాలని హరీశ్రావు అన్నారు.

గతంలో పంచాంగ శ్రవణానికి చాలా ప్రాముఖ్యత ఉండేదని.. అది ఆధునిక ప్రపంచంలో క్రమంగా కోల్పోతుందని హరీశ్రావు చెప్పారు. అందరూ యూట్యూబ్లోనే జాతకం చూసుకుంటున్నారని తెలిపారు. రానురాను పంచాంగ శ్రవణ ప్రాముఖ్యం తగ్గుతుందన్నారు. నేడు మన చేతిలో ఉన్న మొబైల్ మనల్ని ఏకాగ్రతగా ఉండనియడం లేదని చెప్పారు. ఎమ్మెల్యేగా సిద్దిపేటలో బ్రాహ్మణ పరిషత్ భవనాన్ని, సీఎంగా దేశంలోనే మొట్ట మొదటి సారిగా బ్రాహ్మణ కార్పొరేషన్ను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ది అని చెప్పారు. బ్రాహ్మణులు బాగుంటే దేవుడికి పూజాదికాలు బాగా అందుతాయన్నారు. సమాజం సుభిక్షంగా ఉంటుందని హరీశ్రావు తెలిపారు. దేవాలయ ఉద్యోగులకు ప్రతినెల ఒకటో తేదీన ప్రభుత్వ ఖజానా నుంచి కేసీఆర్ జీతాలు అందించారని హరీశ్రావు చెప్పారు. వేదాలను, దేవుడిని, బ్రాహ్మణులను గౌరవించే వ్యక్తి కేసీఆర్ అని చెప్పుకొచ్చారు. సిద్దిపేట బ్రాహ్మణ పరిషత్తును ఒక ఆధ్యాత్మిక వేదికగా మార్చాలని అన్నారు. ప్రతి సమాజానికి ఆధ్యాత్మిక భావన ఎంతో ముఖ్యమని.. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వాలు, పోలీసులు చేయలేని పనిని దేవుడిపై భక్తితో చేయగలుగుతామని అన్నారు. విదేశాల్లో మన సంస్కృతి సంప్రదాయాలను చక్కగా పాటిస్తే.. మనం మాత్రం లైట్ తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలను ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎంత దగ్గర చేస్తే సమాజం అంత సుభిక్షంగా ఉంటుందని అన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో సిద్దిపేటలో వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మిస్తున్నామని ప్రకటించారు. హిందూ ధర్మ పరిరక్షణను నిలబెట్టుకుంటూ, పిల్లలకు సంస్కృతి సంప్రదాయాలను అందించాలని హరీశ్రావు పేర్కొన్నారు.

**మరో 10 ఏళ్లు రాష్ట్రంలో**

## కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది

**ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది**

**టి పి సి సి మహేష్ కుమార్ గౌడ్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారు. ఆదివారం జరిగిన కార్యక్రమం ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సీఎం గా, భట్టి విక్రమార్క ఉప ముఖ్యమంత్రి గా క్యాబినెట్ మంత్రులు ప్రజా సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. కష్టపడితే ఫలితం తప్పకుండా ఉంటుందనీ, అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్రంలో ముందుకు సాగుతోందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుంది.. పెట్టుబడులు పెట్టేందుకు విదేశీయులు ముందుకు వస్తున్నారు. మనం పండిస్తున్న సన్నబియ్యం ఫిలిప్పీన్స్ కు ఎగుమతి చేస్తున్నాం అని అన్నారు. విద్య పరంగా చాలా ఆలోచనలు చేస్తున్నారనీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారు. దేశంలో మల్లికార్జున్ ఖర్గే, యువ నాయకులు రాహుల్ గాంధీ, సోనియమ్మ నేతృత్వంలో కాంగ్రెస్ ఎంతో పటిష్టత తో ఉందన్నారు. మరో పదేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ లో పేదల దేవాలయం లాంటిది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ వారి కోసమే పని చేస్తుందనీ, రాష్ట్రం ఈ విశ్వవసు సంవత్సరం లో రాష్ట్రం మంచి అభివృద్ధి జరగాలని ప్రజలకు సంక్షేమ ఫలితాలు అందాలని కోరారు.

# అన్ని రంగాల్లో దేశానికే ఆదర్శం తెలంగాణ

- దేశంలో కొత్త నగరాల నిర్మాణం జరగాలి
- దేశంలో తెలంగాణ ఓ వెలుగు వెలగాలి
- అందులో భాగంగానే ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి శ్రీకారం
- ఉగాది పచ్చడిలా తెలంగాణ బడ్జెట్
- విశ్వావసు నామ సంవత్సరం అందరి జీవితాల్లో సంతోషాలు, వెలుగులు నింపాలి
- ఈ ఏడాది ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- ఉగాది వేడుకల్లో సీఎం రేవంత్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "ఉగాది పండగ" శుభాకాంక్షలు తెలిపారు. విశ్వావసు నామ సంవత్సరం అందరి జీవితాల్లో సంతోషాలు, వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. తెలంగాణ భాషా సాంస్కృతిక, దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు అద్దూరి లక్ష్మణ్, శంకరయ్య, మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.



ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "తెలంగాణలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో నడుస్తోంది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ ఏడాది ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉగాది పచ్చడిలా షడ్రుచుల సమ్మిళితం. వ్యవసాయం అభివృద్ధి, పేద పిల్లలకు విద్య అందిచేందుకు బడ్జెట్లో అధిక ప్రాధాన్యత ఇచ్చాం. విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి, సంక్షేమం అన్నిటికీ నిధులు కేటాయించాం. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నాం. దేశంలో తెలంగాణ ఓ వెలుగు వెలగాలి.. దేశానికే ఆదర్శంగా నిలవాలి. దేశంలో కొత్త నగరాల నిర్మాణం జరగాలి. అందులో భాగంగానే ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి తెలంగాణ శ్రీకారం చుట్టింది. ఫ్యూచర్ సిటీ పెట్టుబడుల నగరంగా అభివృద్ధి చెందుతుంది. దేశంలో ఫుడ్ సెక్యూరిటీ యాక్టును తీసుకొచ్చి పేదల ఆకలి దూరం చేసేందుకు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇప్పుడు పేదలకు సన్న బియ్యం అందించే పథకానికి ఉగాది రోజున శ్రీకారం చుడుతున్నాం. దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి చేసిన రాష్ట్రాల్లో తెలంగాణ ముందు వరసలో నిలిచింది. రైతులు పండించిన సన్న ధాన్యాన్ని పేదలకు అందించబోతున్నాం. అలాగే పేదల ఆదాయం పెంచాలనేది మా ప్రభుత్వ విధానం. ఇది రాజకీయాలు చేసే సందర్భం కాదు.. అభివృద్ధి చేసే సందర్భం. మా ఆలోచనలు, సంకల్పంలో స్పష్టత ఉంది. తెలంగాణ రైజింగ్-2050 ప్రణాళికతో దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలబెడతామని" చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం రాజ్ భవన్కు సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. ఉగాది సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసి పండగ శుభాకాంక్షలు తెలిపారు.



మంత్రివర్గ విస్తరణ ప్రచారం నేపథ్యంలో గవర్నర్తో రేవంత్ భేటీ ఆసక్తి రెకెత్తిస్తోంది. మరోవైపు నేడు సన్న బియ్యం పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం ఉమ్మడి నల్గొండ జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గానికి చేరుకుని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితోపాటు ఇన్ఛార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు పాల్గొనున్నారు





# 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో 'పింక్ వైరస్

**ప్రస్తుతం కాంగ్రెస్ నేతలకు 'కరప్షన్ వైరస్'! - ఉగాది సందర్భంగా తెలుగు ప్రజలకు పండుగ శుభాకాంక్షలు**
**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం ఆర్థిక ప్రగతిలో దూసుకుపోతోంది - మోడీ చేస్తున్న కృషిలో అందరూ భాగస్వాములు కావాలి - కేంద్ర మంత్రి బండి సంజయ్**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేంద్ర మంత్రి బండిసంజయ్ ఉగాది సందర్భంగా తెలుగు ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ లోని తన నివాసంలో కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం ఆర్థిక ప్రగతిలో దూసుకుపోతోందని, ప్రధాని చేస్తున్న కృషిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జ్యోతిష్య పండితుల ప్రకారం.. ఈ ఏడాది దొంగతనాలు పెరిగే అవకాశముందని, ప్రజా ప్రతినిధులు, అధికారులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడతారని, కొత్త వ్యాధులు ప్రబలే సూచనలు ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనను గమనిస్తే ఈ జ్యోతిష్య ఫలితాలు నిజమని అర్థమవుతోందని అన్నారు. కాంగ్రెస్ నేతలకు 'కరప్షన్ వైరస్' సోకిందని విమర్శించారు. ప్రభుత్వ కాంట్రాక్టుల నుంచి పెండింగ్ బిల్లుల వరకు ప్రతి దాంట్లోనూ కమీషన్లు తీసుకోవడం సహజమైపోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ అవినీతి వల్ల అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.
బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో 'పింక్ వైరస్' సోకి ప్రజలు నష్టపోయారని సంజయ్ విమర్శించారు. బీజేపీ చేసిన పోరాటాల వల్ల తెలంగాణ ఈ పింక్ వైరస్ నుంచి విముక్తి పొందిందని పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీని స్వాగతించిన బండి సంజయ్, బియ్యం ఖర్చంతా కేంద్రమే భరిస్తోందని తెలిపారు. ఒక్క కిలో బియ్యం కోసం రూ. 40 మోడీ సర్కారే చెల్లిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ. 10 ఖర్చు చేస్తున్నదని వివరించారు. ఈ నేపథ్యంలో అన్ని రేషన్ షాపుల్లో ప్రధాని మోడీ ఫోటోలు పెట్టాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగారుస్తోందని ఆరోపించారు. శ్రవణ్ రావు సహా అందరికీ బెయిల్ వచ్చేలా కాంగ్రెస్ సహకరిస్తోందని అన్నారు. గత ఎన్నికల ముందు కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు యూటర్న్ తీసుకున్నారని విమర్శించారు

# కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధం..!

- కాంగ్రెస్ హై కమాండ్ గ్రీన్ సిగ్నల్
- గవర్నర్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- ఆరు మంత్రి పదవులు ఖాళీ భర్తీ చేసే అవకాశం
- చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, శ్రీహరి ముదిరాజ్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డిలకు అవకాశం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావులతో కలిసి రాజ్ భవన్?కు వెళ్లి గవర్నర్?ను కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్?కు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గవర్నర్?తో చర్చించారు. కేబినెట్ విస్తరణ గురించే సీఎం రేవంత్ గవర్నర్?తో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణ ఊహాగానాల నేపథ్యంలో గవర్నర్తో సీఎం సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. కేబినెట్ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, ఉగాది తర్వాత మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని గత కొన్ని రోజులుగా స్టేట్ పాలిటిక్స్?లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్?తో భేటీ కావడం ఆ వార్తలకు మరింత బలం చేకూరుస్తోంది. 2025, ఏప్రిల్ 3న మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కొత్తగా నలుగురు మంత్రులుగా ప్రమాణం స్వీకారం చేస్తారని సమాచారం. గవర్నర్?తో సీఎం రేవంత్ భేటీ కావడంతో కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధమైందని చర్చ జోరందుకుంది. కాగా ప్రస్తుతం రేవంత్ రెడ్డి కేబినెట్ లో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. దాదాపు 15 నెలలుగా కేబినెట్ విస్తరణ పెండింగ్?లో ఉండటంతో ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే విస్తరణ చేపట్టాలని రాష్ట్ర నాయకత్వం, హైకమాండ్ సూత్రపాయంగా నిర్ణయించాయి. ఇందులో భాగంగానే ఇటీవల ఢిల్లీలో పార్టీ పెద్దలతో రాష్ట్ర నేతలు భేటీ అయ్యి మంత్రి వర్గ విస్తరణపై చర్చించారు. సామాజిక సమీకరణాలు, క్యాస్ట్ ఈక్వేషన్స్ వంటి అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించాయి. ప్రస్తుతం నిజామాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు కేబినెట్లో ప్రాతినిధ్యం లేదు. దీంతో ఈ జిల్లాలకు కేబినెట్లో అవకాశం కల్పించే అవకాశం ఉంది. ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రస్తుతం ఎవరూ మంత్రి వర్గంలో లేరు. దీంతో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి దాదాపుగా మంత్రి పదవి ఖరారైపోయిందనే ప్రచారం ఉంది. అలాగే.. రెడ్డి సామాజిక వర్గానికి ఈ సారి రెండు మంత్రి పదవులు దక్కుతాయనే ప్రచారం ఉంది. రేసులో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి



ఉన్నారు. రాజగోపాల్ రెడ్డి చాలా కాలంగా మంత్రి పదవిని ఆశిస్తున్నారు. ముఖ్యంగా తాను హోంశాఖను కోరుకుంటున్నట్లు పదే పదే మీడియా వద్ద ప్రస్తావిస్తూ వస్తున్నారు. ఆయనకు బెర్త్ ఖరారయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే నిజామాబాద్ జిల్లా నుంచి మంత్రులుగా ఎవరూ లేరు. బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి చాన్స్ వస్తుందనే ప్రచారం ఉంది. ముదిరాజ్ కోటాలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఫిక్స్ అయినట్లు టాక్. ప్రస్తుతం భర్తీ చేయనున్న నాలుగు మంత్రి పదవుల రేసులో ఈ నలుగురు ముందు వరుసలో ఉన్నారు. ఇప్పటి వరకు అయితే హైకమాండ్ అధికారికంగా మంత్రి పదవుల జాబితాను ప్రకటించలేదు. దీంతో ఆమాత్య యోగం ఎవరికీ దక్కుతుందోనని కాంగ్రెస్ శ్రేణులతో పాటు రాష్ట్ర రాజకీయాల్లోనూ ఉత్కంఠ నెలకొంది. మరీ ఈ ఉత్కంఠకు తెరపడాలంటే కాంగ్రెస్ హైకమాండ్ మంత్రి పదవుల జాబితా ప్రకటించే వరకు వెయిట్ చేయాల్సిందే.

# బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ఆమోదించే వరకు పోరాటం

**ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరుగర్జన మహా ధర్నాకు హాజరు కావాలి - అఖిలపక్ష పార్టీలను కలిసి కోరిన జాజుల శ్రీనివాస్ గౌడ్ బృందం**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీల విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంట్లో ఆమోదించి బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని ఏప్రిల్ రెండవ తేదీన ఢిల్లీలో జరిగే బీసీల పోరు గర్జన సభకు అఖిలపక్ష పార్టీల నేతలు హాజరై బీసీలకు అండగా నిలబడాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆయా రాజకీయ పార్టీల నేతలను కలిసి కోరారు
కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ మధుసూదనా చారి టీజేఎస్ అధ్యక్షులు కోదండరాం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ లను ఈరోజు వారి పార్టీ కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రాన్ని జాజుల శ్రీనివాస్ గౌడ్ అందజేశారు
ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జాతి జనగణలో బీసీ కుల గణన చేపట్టాలని, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్లో ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 2వ తేదీన ఢిల్లీలోని జంతర్మంత వద్ద బీసీల పోరు గర్జన మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు హాజరై బీసీలకు అండగా నిలబడాలని ఆయా రాజకీయ పార్టీల అధ్యక్షులు కోరినట్లు ఆయన తెలిపారు
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీల రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఉన్న అన్ని రాజకీయ పార్టీలు బెషరతుగా మద్దతు తెలిపాయని, ఇందుకు ఈ సందర్భంగా ఆయన రాజకీయ పార్టీల నేతలను కలిసి స్వయంగా ధన్యవాదాలు తెలిపామని ఆయన అన్నారు రాష్ట్ర అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఏ విధంగా బీసీ బిల్లుకు మద్దతు తెలిపారు పార్లమెంట్లో కూడా ఆమోదించే వరకు బీసీల పోరాటానికి అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు బీసీల ఓట్లతో గెలిచి చట్టసభల్లోకి వెళుతున్న రాజకీయ పార్టీల నేతలు బీసీ బిల్లు ఆమోదించడం ద్వారా బీసీల రుణం తీర్చుకోవాలని ఆయన కోరారు



ఈ ప్రతినిది బృందంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రం గౌడ్, వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల వెంకటేష్ సగర ఉప్పర సంఘం అధ్యక్షులు శేఖర్ సగర, నాయకులు, ఎస్ దుర్గయ్య గౌడ్, జాజుల లింగం గౌడ్, ఐలి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

## 'ఫ్యూచర్ సిటీ తో లక్షలాది మందికి ఉపాధి

హైదరాబాద్: ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి అన్నారు. ప్రపంచస్థాయిలో హైదరాబాద్కు గుర్తింపు తీసుకురావాలని యత్నిస్తున్నామని చెప్పారు. నగరంలోని రవీంద్రభారతిలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో సీఎం పాల్గొని మాట్లాడారు. "ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నా. భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ షడ్రుచుల కలయికలా ఉంది. ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలనేదే ఆయన ఆలోచన. బడ్జెట్లో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలకు అధిక నిధులు కేటాయించాం. పెట్టుబడులు రావాలంటే శాంతిభద్రతలు అదుపులో ఉండాలి. దేశానికి తెలంగాణ ఆదర్శంగా ఉండేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం. మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి యత్నిస్తున్నాం. ఫ్యూచర్ సిటీ.. ప్రజలు నివసించే నగరమే కాదు.. పెట్టుబడుల నగరం. లక్షలాది మందికి ఉపాధి కల్పించేలా ఫ్యూచర్ సిటీ నిర్మాణం ఉంటుంది. అని సీఎం రేవంత్ వివరించారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
# అక్షరం
4 సోమవారం 31 మార్చి 2025
suryaeditpage@gmail.com

## ఉగాదికి స్వాగతం



క్రొత్త సంవత్సరపు ఆశల పల్లకి
సుఖ ,సంతోషాల సమ్మిళితం
ప్రేమానురాగాల మేళవింపు
పదహారణాల పడుచు ప్రతిరూపం
అదే నేటి విశ్వావసు నామ పర్వదినం
సంస్కృతి, సంప్రదాయాల కలయిక
సమతా,మమతల సంగమం
కోయిల రాగాల మధురిమ
షడ్రుచుల పసందైన సమ్మేళనం
అదే నేటి విశ్వావసు నామ శుభదినం
లేలేత చిగురుల పులకరింపు
ప్రవచనాల ఫలప్రదపు పలకరింపు
రాశిఫలాల శుభప్రద సూచిక
కవులు కమ్మనైన కవన వీచిక
అదే నేటి విశ్వావసు నామ పండుగ దినం
చివరగా..
కష్టం, సుఖం నేర్పేది
తీపి,చేదు చూపేది
మంచి,చెడు తెలిపేది
చీకటి,వెలుగు కలిపేది
అదే నేటి విశ్వావసు నామ ఉగాది
భవిష్యత్తు విశ్వాసానికి ఊపిరి పోసే
విశ్వావసు నామ ఉగాదికి స్వాగతం
సుస్వాగతం

**కయ్యూరు బాలసుబ్రహ్మణ్యం**
**7780277240**

## విశ్వా వసు ఉగాదికి స్వాగతం



క్రోధి నామ ఉగాది నీకు వీడ్కోలు
విశ్వా వసు ఉగాది నీకు స్వాగతం
క్రోధి నీ మంచి చెడులు చెప్పి
విశ్వ వసుకు విశ్వాసము పెంచు!
ఉగాదులు వస్తూ పోతుంటాయి
పోతే రానిది తిరిగి పొందలేనిది
కాల గమనంలో
ఉచ్ఛ్వాస నిశ్వాసల విశ్వాసమే!
ఉగాది నీవు వస్తున్నట్లు
కోయిలలు కూస్తున్నాయి
కవి గానాలు వినిపిస్తున్నాయి
తరువులు పూ ఫలాలతో నిండుగ!
ఆధునికత కప్పుకున్న మనిషి
అన్నీ మరిచి పోయి
ఆర్థిక వలయంలో
అలుపెరుగక పరిభ్రమిస్తున్నాడు!
పాలకులు పాలితులు
ఋజువర్తనులై మెలుగునట్లు
బుద్దులు సుద్దులు చెబుతావని
విశ్వాస ఉగాది నీకు స్వాగతం!

**పి.బక్కారెడ్డి**
**. 9705315250**

## ఉగాది



పచ్చ పచ్చని తరుల శోభలతో
తియ్య తియ్యని చెఱకుతో
కోకిలమ్మ మధుర గానంతో
మల్లె పూల గుభాళింపుతో
వేప పువ్వు అక్షింతలతో
మోదుగపూల కెంపు ఛాయతో
తొలకరి జల్లులు పరామర్శతో
శిశిరపు ఎండుటాకులను విడచి
వసంతపు పచ్చటి ఆకులను తొడిగి
చైత్రమాసపు వసంత ఋతువులో
మధుర ఫల మధు మాసములో
షడ్రుచులను ఆరగించి
ఆహ్లాదకరమైన ఆనందం పొంది
పలువిధాల సుఖ సంతోషాలు అనుభవించి
నవ వసంతానికి నాంది పలకాలి..!!

**నాగమునిి.యం**
**9490856185**

## ఉగాది వచ్చింది



మామిడి తోరణాలు
పసుపుపచ్చని వాకిళ్లు
యువతుల లంగావోణీలు
మా ఇల్లు పండుగ
పలకరింపుల లోగిళ్ళు
షడ్రుచుల మేళవింపు
చెడును విసర్జింపు
ప్రతి ఏడాది తానొస్తూ.. వస్తూ..
ఎన్నో ఊసులు మోసుకొస్తుంది
కోయిల గానాలతో,
ప్రకృతిని పులకరింపజేసే
సంగీతాన్ని వినిపిస్తుంది
వేపచెట్టు పూతను రాల్చుతూ
వెచ్చగా పలకరిస్తుంది
గడిచిన చేదైన జ్ఞాపకాలను
విసిగిస్తున్న వ్యాపకాలను వదిలేయ్ ...
వెనుదిరిగి పదేపదే చూడకు
తడిపేస్తున్న ఆలోచనలతో తల్లడిల్లక
నీలోని బద్ధకాన్ని వదిలి లే నిద్దుర...
బలవంతంగా బాగుపడమని చెప్పరెవ్వరు
నీకై నువ్వు లేవాలి నీ విజయాన్ని తట్టి లేపాలి
ప్రతి అడుగు నూతన ప్రారంభం కావాలి
వసంతం మారితే బ్రతుకులు మారవు
ఇంటిని అలంకరిస్తే పరిస్థితులు చక్కబడవు
ఉగాది వచ్చిందని సరదాలు కాదు
దగా చేసే.. నీ మనస్తత్వం మారాలి...
నిన్నటిలా రేపుండకూడదన్న అభిరుచుండాలి
నేటి నీ అడుగుల్లో స్థిరత్వముండాలి

**వాసి జ్యోత్స్న**
**9866843005**

## ఉగాది హైకూలు

నీ నిమిత్తం లేకుండా
ఆదాయమా
కూర్చొని చూడు కరిగిపోతాయి !
తెంపి చూడు
అవమానాల ముడి
రాజపూజ్యం ఎవరి సొంతం !

ఓ సారి రాసి చూడు
ఏ పరీక్ష రాయకుండా
ఇచ్చే ఫలితాలే రాశి ఫలాలు !

వసంతాన్నే కాదు
శిశిరాన్ని జీర్ణించుకోవాలి
జీవితం షడ్రుచుల పరమాన్నం !

రాలినివి రాలని
చిగురూ పూత నీకు కొత్త కాకూడదు
ఉగాది సందేశం !

**౧- తిప్పాన హరి రెడ్డి**
**84938 32412**

### తెలుగు సాహితీవనం కథ, కవిత పురస్కారం
## 2025 పోటీ ఫలితాలు

కథా పురస్కారం విజేతలు: నామని సుజనాదేవి- కరీంనగర్, రమాదేవి కులకర్ణి- హైదరాబాద్, ఆచంట సుధాకళ్యాణి - హైదరాబాద్, ఎం.ఆర్.అరుణ కుమారి - చిత్తూరు కవితా పురస్కారం విజేతలు: శింగరాజు శ్రీనివాస్ - ఒంగోలు, కృష్ణవేణి పరాంకుశం - ఒంగోలు, జయసుధ కోసూరి- ఏలూరు, సోమిశెట్టి వేణుగోపాల్ - కరీంనగర్ కథలకు న్యాయనిర్ణేతలుగా సత్యాజీ, స్వాతి శ్రీపాద, కవితలకు న్యాయనిర్ణేతలుగా ఏనుగు నరసింహారెడ్డి, ఈతకోట సుబ్బారావు వ్యవహరించారు. తెలుగు సాహితీవనం జూలై లో నిర్వహించే 8వ వార్షికోత్సవం సభలో విజేతలకు పురస్కార సన్మానాలు ఉ ం టాయని నిర్వాహకులు శాంతికృష్ణ తెలిపారు.

# భూమి నైసర్గిక స్వరూపం



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, దమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

శుకయోగి పరీక్షిన్మహారాజుకు భూనైసర్గిక స్వరూపాన్ని వివరిస్తూ ఇలా చెప్పాడు.

ఈ భూమి ఒక పద్మం. దానికి మధ్యన జంబూద్వీపం ఉన్నది. దీని పొడుగు లక్ష యోజనాలు. వెడల్పు లక్ష యోజనాలు. ఇది తామర ఆకులాగా గుండ్రంగా ఉంటుంది. ఈ ద్వీపంలో వర్షాలు అనే విభాగాలున్నాయి. ఇవి తొమ్మిది. ఒక్కొక్క వర్షానికి వైశాల్యం తొమ్మిది వేల యోజనాలు. ఈ వర్షాలను విభజిస్తూ ఎనిమిది పర్వతాలు సరిహద్దులుగా ఉన్నాయి. తొమ్మిది వర్షాలలో మధ్యదాని పేరు 'ఇలావృతం'. దీనికి మధ్యభాగంలో బంగారు రంగుతో 'మేరు పర్వతం' ఉంది. భూమి అనే పద్మానికి నడుమ మేరు పర్వతం ప్రకాశిస్తూ ఉంటుంది. అది పద్మానికి మధ్యన ఉండే బొడ్డులాగా శోభిస్తూ ఉంటుంది. మేరువు కులపర్వతాలకు రాజు లాంటిది. దాని స్థితి దేవతలకే అర్థంకాకుండా, అంతుపట్టకుండా, విడ్డూరం కొల్పుతూ ఉంటుంది. (ఇలావృతం అంటే భూమి చేత ఆవరించబడ్డదని. భూగోళానికి నడిమి భాగం నాభి. ఇది భూగర్భానికి, భూమధ్యరేఖకు సూటిగా లోపాలు వైపున ఉంటుంది. మేరువు అంటే ఇరుసు, అంటే భూపరిభ్రమణానికి కేంద్రం, అని అర్థం. దేవతలు కూడా మేరువు మహిమకు ఆశ్చర్యపడతారంటే, భూపరిభ్రమణం ఎలా జరుగుతుందో ఎవ్వరికీ అంతుచిక్కని పరమేశ్వరుడి లీల!).

మేరు పర్వతం ఎత్తు లక్ష యోజనాలు. దాని శిఖరం ఎత్తు పదహారువేల యోజనాలు. ఈ శిఖరం భూమిలోకి కూడా పదహారువేల యోజనాల లోతుకు చొచ్చుకుని ఉంటుంది. ఈ శిఖరం వైశాల్యం 32 వేల యోజనాలు. మేరువుకు ఉత్తరం వైపు నీలం, శ్వేతం,శృంగవత్తుఅనే పర్వతాలు ఆకాశాన్ని తాకుతుంటాయి. ఇవి రెండు వేలయోజనాల విస్తీర్ణం ఉంటాయి. ఇవి తూర్పు పడమరలకు, దక్షిణ ఉత్తరాలకు విస్తరించి ఉన్నాయి, ఇదొక రమ్యమైన దృశ్యం! ఈ 'నీలశ్వేతశృంగవత్తు' పర్వతాలనే సరిహద్దు పర్వాతలని కూడా అంటారు. వీటికి తూర్పున, పడమరన, చిట్టచివర, ఉప్పు సముద్రాలు తాకుతూ ఉంటాయి. అంటే, తూర్పు పశ్చిమాలవైపు ఉప్పు సముద్రాలు తాకేవరకు ఈ పర్వతాలు విస్తరించి ఉన్నాయన్నమాట. ఇవి ఉత్తరం వైపు ఒకదానికంటే మరొకటి పదవ వంతు పొడుగు తగ్గుతూ ఉంటాయి. వీటి మధ్య ప్రదేశంలో రంయకం,హిరణ్మయం, కురు అనే పెర్లుకల వర్షాలున్నాయి. అవి తొమ్మిదివేల యోజనాల మేర విస్తరించి ఉన్నాయి. ఉప్పు సముద్రాల దాకా ఇవి వ్యాపించి ఉన్నాయి. 'నీలశ్వేతశృంగవత్తు' పర్వతాల మధ్యనున్న కొలతలలో సరిపడి ఉంటుంది ఈ వర్షాల విస్తీర్ణం.

ఇలావృత వర్షానికి దక్షిణం వైపున నిషధం, హేమకూటం, హిమవంతం అనే పర్వతాలున్నాయి. అవి సరిహద్దు పర్వతాలు. తూర్పునుండి పడమ-రకు పొడవుగాను, ఉత్తరంనుండి దక్షిణానికి వెడల్పుగాను నీలాది పర్వతాల మాదిరిగానే ఇవీ నెలకొని ఉంటాయి. ఈ పర్వతాల మధ్య ప్రదేశంలో మూడు వర్షాలున్నాయి. కింపురుష వర్షం, హరి వర్షం, భారత వర్షం ఆ మూడిటి పేర్లు. ఇలావృత వర్షానికి పడమట మాల్యవంత పర్వతం, తూర్పున గంధమాదన పర్వతం సరిహద్దు గిరులు. ఈ పర్వతాలు రెండూ, ఉత్తరం వైపు నీలం, దక్షిణం వైపు నిషధం అనే పర్వతాల వరకు పొడవుగా ఉంది, రెండువేల యోజనాల విస్తీర్ణం కలిగి ఉన్నాయి. ఆ మాల్యవంత, గంధమాదన గిరులు కేతుమాల వర్షానికి, భద్రాశ్వ వర్షానికి హద్దును నిర్దేశిస్తున్నాయి.

మేరు పర్వతానికి నాలుగు దిక్కులలో నాలుగు పర్వతాలున్నాయి. అవి: తూర్పున మందర పర్వతం, దక్షిణాన మేరుమందర పర్వతం, పశ్చిమంలో సుపార్శ్వ పర్వతం, ఉత్తరంలో కుముద పర్వతం. ఇవి ఒక్కొక్కటి పదివేలయోజనాల ఎత్తు, పదివేలయోజనాల వైశాల్యం కలిగి ఉన్నాయి. ఇవి మధ్యలో ఉన్నతంగా, స్తంబంలా ఉన్న మేరువుకు చుట్టూ నాలుగు చిన్న స్తంబాలలో ఉంటాయి. ఈ నాలుగు పర్వతాలలో (మందరం) మామిడి, (మేరువు) నేరేడు, (సుపార్శ్వం) కదంబ, (కుముదం) మర్రి చెట్లు బాగా ఎత్తుగా పెరిగి పతాకాలలా ఉంటాయి. ఈ చెట్లు పదకొండు యోజనాల ఎత్తు, అంటే వైశాల్యంతో ఉంటాయి. ఈ పర్వతాల శిఖరాల మీద నాలుగు మడుగులున్నాయి. మందర పర్వత శిఖరం మీద పాలతో నిండిన మడుగు, మేరువులో తేనె నిండిన మడుగు, సుపార్శ్వంలో చెరకు రసం నిండిన మడుగు, కుముదంలో మంచినీళ్లు నిండిన మడుగు ఉన్నాయి. వాటిల్లో నిష్టగా స్నానం చేసినవారు సహజమైన సిద్ధుల వైభవాన్ని పొంది ఉంటారు. ఈ పర్వత శిఖరాల మీద నాలుగు ఉద్యానవ నాలున్నాయి. ఇవి దేవోద్యానాలు. నందనం, చైత్రరథం, వైభ్రాజికం, సర్వతోభద్రం అని ఆ వనాల పేర్లు. వీటిలో దేవతా శ్రేష్ఠులు అప్సరసలతో కలిసి, గంధర్వ గానాన్ని వింటూ విహరిస్తారు.

మందర పర్వతం చివరనున్న మామిడి చెట్ల పళ్ళు కొండమీద రాలి, చితికి, వాటి రసం అద్భుతమైన నదీ ప్రవాహంగా మారింది.దాని పేరు అరుణోదం లేదా అరుణోనది. ఆ నదిలో పార్వతీదేవికి అనుచరులైన పుణ్య స్త్రీలు స్నానం చేస్తారు. మేరు పర్వతాల మీద ఉన్న నేరేడు చెట్ల జంబూ ఫలాలు మగ్గి వాటంతట అవే రాలిపోయి, చిట్లి, ఆ రసం అమృత ప్రవాహంలాగా పారుతుంది. ఆ జంబూ ఫలాల రస ప్రవాహమే జంబూ నది. ఇది ఇలావృత వర్షానికి దక్షిణాన భూముల్లో ప్రవహిస్తుంది. ఆ నదీజలాల ఇసుక జంబూ నదీ రసంతో తడపబడి సూర్య కిరణాలకు, గాలికి బంగారంగా మారుతుంది. అందుకే స్వచ్ఛమైన బంగారానికి 'జాంబూనదం' అన్న పేరు వచ్చింది. దేవతలలో ముఖ్యులు ఈ జాంబూ నదాన్ని ఆభరణాలుగా ధరిస్తారు. ఈ బంగారం మంచి వన్నె కలది. సుపార్శ్వ పరవటం పైకొన నుండి ఐదు తేనె ధారలు ప్రవహిస్తూ ఉంటాయి. ఐదు ముఖాలుగా ఆ ప్రవాహం సాగుతుంది. ఈ ధారలు ఇలావృత వర్షం పడమటి భాగాన్ని తడుపుతూ వుంటాయి. కుముద పర్వత శిఖరం మీద పుట్టిన ఒక పెద్ద మర్రిచెట్టు (శతవల్శ) కొమ్మల నుండి పాలు, పెరుగు, నేయి, తేనె, బెల్లం, విశిష్టమైన అన్నం కిందకు ఇలావృత వర్షం మీదకు జారుతాయి. అలాగే మానవుల కోర్కెలు తీర్చడానికి, బట్టలు, మంచాలు, ఆసనాలు, నగలు మొదలైన వస్తువులు ఇలావృత వర్షం మీద కుముద పర్వతం నుంచి వచ్చి పడతాయి.

మేరు పర్వతానికి చుట్టూ కురంగ, కురర, కుసుంభ, వైకంకత, త్రికూట, శిశిర, పతంగ, రుచక, నిషధ, శితివాస, కపిల, శంఖ (వైడూర్య చారుధి హంస విహంగా ఋషభ నాగ కాలంజర నారదాది) పర్వతాలుంటాయి. తూర్పు వైపున జఠరం, దేవకూటం అనే పర్వతాలున్నాయి. పశ్చిమాన పవన, పారియాత్రాలనే పర్వతాలున్నాయి. ఇవి ఒకదానికొకటి పద్దెనిమిది వేల యోజనాలు దక్షిణం నుండి ఉత్తరానికి పొడవుగా వ్యాపించి ఉంటాయి. తూర్పు నుండి పశ్చిమానికి రెండువేల యోజనాల వెడల్పు కలిగి ఉంటాయి. మేరువుకు దక్షిణ భాగంలో కైలాస, కరవీర పర్వతాలున్నాయి. ఉత్తర భాగంలో త్రిసృంగ, మకర పర్వతాలున్నాయి. వీటి పొడవు వెడల్పులు కూడా పై పర్వతాల ప్రమాణంలోనే ఉంటాయి. మేరునగానికి ఇలా ఎనిమిది పర్వతాలూ ప్రదక్షిణ చేస్తున్నట్లుగా ఉంటాయి. మేరు



## శ్రీ మహాభాగవత కథ-29

శిఖిరంలో మధ్య భాగాన పదివేల యోజనాల వెడల్పు, అంతే ప్రమాణం పొడవు ఉండి (సమచతురస్రంగా) బంగారుమయమైన ఒక పట్టణం ఉంది. దాని పేరు బ్రహ్మ పురం లేదా శాతకౌంభి. ఈ బ్రహ్మ పురానికి ఎనిమిది దిక్కుల్లోనూ 280 వేల యోజనాల లోకపాలకుల పురాలున్నాయి. వాటి పేర్లు: అమరావతి, తేజోవతి, సంజ్ఞమణి, కృష్ణాంగన, శబ్దావతి, గంధవతి, మహోదయ, యశోమతి.

బ్రహ్మ పట్టణంలో పూర్వం హరి వామనావతారం ఎత్తి ఎదిగినప్పుడు ఆ త్రివిక్రముడి కాలిగోటి దెబ్బకు ఉర్ధ్వాండం పగిలిపోయింది. ఇలా అపగిలిన బ్రహ్మాండం పై భాగంలో కన్నం పడి నీటిధార అండంలోకి ప్రవేశించింది. ఆ జలదార శ్రీహరి కాలిని తాకడం వల్ల సకల జనుల పాపాల్ని నశింపచేస్తూ, 'భగవత్పది' (విష్ణుపది) అనే పేరుతో ప్రసిద్ధికెక్కింది. ఆ పుణ్యధార చాలాకాలం స్వర్గంలో విహరించింది. అదే విష్ణుపదం (ఇది ద్యులోకం). ఉత్తానపాదుడి కొడుకు ధ్రువుడు ఉండే మండలం అదే. భగవత్పది ధ్ర-ువమండలం చేరి కొన్ని యుగాలయింది. ధ్రువమండలానికి కింద సప్తర్షి మండలం ఉంది. సప్తర్షులూ ఆకాశగంగను తమతమ జటాజూ టాలలో ధరిస్తూ ఉంటారు. ఆ నది అక్కడ నుండి అసంఖ్యాకమైన విమా నాలు ఆవరించి, కిక్కిరిసి ఉన్న మార్గాల గుండా వచ్చి, విశాలమైన దేవయాగ మార్గం ద్వారా చంద్ర మండలాన్ని చుట్టి, తడిపి, మేరు పర్వత శిఖరమందున్న బ్రహ్మలోకం మీద పడుతోంది. అక్కడ నాలుగు ద్వారాలలోనూ నాలుగింటిగా విడిపోతుంది. విష్ణుపదికి ఇక్కడా నాలుగు పేర్లు. అవి: సీత, అలకనంద, చక్షువు, భద్ర. ఈ నాలుగు నదులూ దీర్ఘంగా ప్రవహించి ఉప్పు సముద్రంలో కలుస్తాయి. ఇలా ప్రవహిస్తోంది విష్ణుపది.

నాలుగింటిగా విడిపోయి ప్రవహిస్తున్న ఈ నది పాయలలో సీతానది తూర్పు వైపు ప్రవహిస్తుంది. బ్రహ్మసదనం నుండి కేసర పర్వత శిఖరాలమీద పడి కిందకు పారి, గంధమాదన పరవటం శిఖరాల పైభాగంలో పడి భద్రాశ్వవర్షాన్ని ఏలుతూ తూర్పున ఉప్పు సముద్రంలో ప్రవేశిస్తోంది. చక్షువు అన్న పేరుతో ప్రసిద్ధి పొందిన నది పశ్చిమ ద్వారం నుండి వచ్చి మాల్యవత్పర్వతం మీద పడి, అటునుండి కేతుమాల వర్షాన్ని పవిత్రం చేస్తోంది. అలా వచ్చి పడమటి లవణ సాగరంలో కలుస్తుంది. భద్ర నది తన సాటిలేని ప్రవాహంతో ఉత్తరద్వారం నుండి వచ్చి కుముద, నీల శ్వేతాఖ్య పర్వత శిఖరాల మీద క్రమంగా ప్రవహించి, శృంగపర్వతానికి వచ్చి, మానసోత్తరాలైన కురు భూములను పవిత్రం చేస్తోంది. అల అవచ్చి ఉత్తరపు ఉప్పు సముద్రంలో లీనమవుతున్నది. అలకనంద నది బ్రహ్మ సదనం నుండి దక్షిణంగా ప్రవహిస్తోంది. వెళ్లడానికి అసాధ్యమైన పర్వతాల మీదకు పోతుంది. హేమకూట, హిమకూట పర్వత శిఖరాలను త్రుళ్ళి పడుతూ తాకి, మహావేగంతో కర్మక్షేత్రమైన భారత వర్షాన్ని పవిత్రం చేస్తోంది. అలా వచ్చి దక్షిణపు లవణ సముద్రంలో కలుస్తున్నది. అలా లోకంలో మేరువు మొదలైన పర్వతాలకు పుత్రికలై జన్మించిన పుణ్యతీర్థాలు (నదులు) వేలాదిగా ఉన్నాయి.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం,**
**రామకృష్ణ మఠంప్రచురణ ఆధారంగా)**

## భూమి కథ




పెర్ల్ ఎస్ బక్ రచనల్లో 'ద గుడ్ ఎర్త్ 'విశిష్టమైన నవల. బక్ మిషినరీల కూతురు అవ్వడం వల్ల ఆమె అమెరికన్ అయినప్పటికీ కూడా తన జీవితంలో ఎంతో కాలం చైనాలో కూడా గడిపారు.అక్కడి పరిస్థితుల,ఆచారాల, సంప్రదాయాల పట్ల బక్ కు ఉన్న అవగాహన, ప్రపంచం పట్ల ఉన్న విస్తృత పరిశీలన కోణం ఈ గుడ్ ఎర్త్ నవలలో స్పష్టం అవుతుంది. ఈ గుడ్ ఎర్త్ కు కొనసాగింపుగా తర్వాత ఇంకో రెండు నవలలు కూడా వచ్చాయి. ఈ నవలలో చైనాలో ఉన్న సంప్రదాయాలు,పరిస్థితులు, మనుషుల్లో పరిస్థితులతో వచ్చే మార్పులు,కరువు కాటకాలు-సంపదలు,యుద్ధాలు మనుషులను ఎలా మారుస్తాయి?వంటి ఎన్నో అంశాలు కూడా అంతర్లీనంగా ఉన్నాయి. అమెరికన్ రచయిత్రుల్లో నోబెల్ పురస్కారం పొందిన మొదటి మహిళా రచయిత్రి బక్. ఈ 'ద గుడ్ ఎర్త్' నవలకు 1932 లో పుల్టిజర్ పురస్కారం దక్కింది. ఇది ప్రతి ఒక్కరూ తప్పకుండా చదవాల్సిన క్లాసిక్ నవల. వాంగ్ లూంగ్ అనే ఓ పేద రైతు చైనాలోని ఓ గ్రామంలో నివసిస్తూ ఉంటాడు. అతను పెళ్ళి వయసుకు వస్తాడు. ఈ నవలా కాలంలో చైనాలో మార్పులు ఓ పక్క,ఇంకో పక్క తమ ఆచారాలకు కట్టుబడే సమాజం ఇంకో పక్క ఉన్నాయి. వాంగ్ ఉంటున్న ఆ ఊరిలో హౌంగ్ హౌస్ అనేది గొప్పవారి ఇల్లు. అక్కడ జమీందారులు ఉండేవారు.వారి దగ్గర ఎందరో స్త్రీ బానిసలు కూడా ఉండేవారు. వాంగ్ ఆ బానిసల్లో వయసులో ఉన్న ఓ లాన్ అనే స్త్రీను కొనుక్కుని వివాహం చేసుకుంటాడు.ఆమె అందంగా లేకపోయినా పట్టించుకోడు. అతని తండ్రి కూడా అందంగా ఉన్న స్త్రీలు బానిసలుగా ఉంటే ఆ జమీందారుల ఉంపుడుకత్తెలుగా మారతారే తప్ప బాధ్యత ఉన్న భార్యలు కాలేరని, తమకు కావాల్సింది కుటుంబానికి పిల్లలు అందించి,కుటుంబ బాధ్యత పంచుకునే స్త్రీ మాత్రమే అని అందం గురించి ఆలోచించవద్దని తండ్రి హితబోధ చేస్తాడు.అలా ఓ లాన్ అతని జీవితంలోకి ప్రవేశిస్తుంది. నాటి నుండి వాంగ్ తో కలిసి ఓ లాన్ అన్నీ బాధ్యతలు పంచుకుంటుంది. ఓ పక్క ఇంటి పనులు చేస్తూనే పొలం పనులు కూడా చేస్తుంది భర్తతో కలిసి. కొన్నాళ్ళకు వాంగ్ కు ఓ కొడుకు పుడతాడు. అదే సమయంలో హౌంగ్ హౌస్ లో జమీందారు స్త్రీల వ్యసనంతో,అతని భార్య మత్తు పదార్ధాలకు బానిస కావడంతో వారి ఆస్తులు క్రమక్రమంగా తగ్గిపోతూ ఉంటాయి. తన కష్టంతో ఎదిగిన వాంగ్ వారి నుండి కొంత భూమి కొనుక్కుంటాడు. వాంగ్ పొలం వాతావరణం అనుకూలించడంతో బాగా పండుతుంది. దానితో లాభాలు వస్తాయి. ఓ లాన్ ఇంకో కొడుకును కంటుంది. వాంగ్ కుటుంబ సంపద అతని బాబాయి కంటిలో పడుతుంది. ఏ పని చేయకుండా, సోమరులుగా ఉన్న వారికి కూడా సమాజానికి భయపడి వాంగ్ సాయం చేయాల్సి వస్తుంది.

వాంగ్ భార్య ఇంకో కూతుర్ని కంటుంది. ఇదే సమయంలో ఆ ప్రాంతం అంతా కరువు వస్తుంది. వాంగ్ కుటుంబం కూడా కొన్నాళ్ళకు ఆ కరువు బారిన పడక తప్పదు.ఆ సమయంలోనే ఓ లాన్ మళ్ళీ గర్భవతి అవుతుంది. అక్కడ కరువు ఎంత దారుణంగా ఉంటుందంటే మనుషులు ఏది దొరికినా తినే పరిస్థితుల్లో ఉంటారు. ఆఖరికి మనుషులు మనుషుల్ని కూడా తినే పరిస్థితుల్లో,ఎవరైనా ధనికులు ఉంటే దోచుకు తినే పరిస్థితుల్లో ఉంటారు. వాంగ్ ఇంటిని కూడా అతని బాబాయి చెప్పుడు మాటలు విని ఉన్న కొన్ని గింజలను ఆ ఊరి వారు దోచుకుంటారు. అదే సమయంలో అందరి ఆకలి కుటుంబంలో తీరని పరిస్థితుల్లో తాను జన్మనిచ్చిన రెండో కూతుర్ని పుట్టగానే హత్య చేస్తుంది ఓ లాన్. ఆకలి ఎటువంటి పనులు మనిషి చేత చేయిస్తుందో ఈ పరిస్థితులు స్పష్టం చేస్తాయి.

ఆ పరిస్థితుల్లో అక్కడి నుండి దక్షిణాన ఉన్న పట్టణానికి కుటుంబంతో కలిసి వలస వెళ్ళిపోతాడు వాంగ్. అప్పటి వరకు నేల మీద బ్రతికిన వాంగ్ కుటుంబం అక్కడ ఎలా బ్రతికాలో తెలియని పరిస్థితుల్లో అక్కడ వాంగ్ ఇద్దరు కొడుకులు ,భార్య ,కూతురు అడ్డుక్కుంటూ సంపాదిస్తూ ఉంటారు. వాంగ్ ఆ పని చేయలేక ఓ రిక్షాను అద్దెకు తీసుకుని దాని మీద కొంత సంపాదిస్తూ ఉంటాడు. ఆ తర్వాత క్రమంగా వాంగ్ కొడుకులు దొంగతనాలు కూడా చేస్తూ ఉంటారు.అక్కడ యుద్ధం వచ్చిన పరిస్థితుల్లో ,అక్కడ కూడా కరువు కబళించబోతున్న సమయంలో అక్కడ పేద వారు ధనవంతుల కుటుంబాలను దోచుకుంటున్న సమయంలో వాంగ్ కూడా ఓ ఇంట్లో డబ్బు అలానే సంపాదిస్తాడు.అతని భార్య కూడా ఓ ఇంట్లో నగలు దొంగతనం చేస్తుంది. తమకున్న కూతుర్ని బానిసగా అమ్మి వచ్చిన డబ్బుతో తమ ఊరికి తిరిగి వెళ్ళిపోదామనుకున్న వాంగ్ కు అలా డబ్బు,నగలు దక్కడంతో అక్కడి నుండి స్వస్థలానికి చేరుకుంటాడు. వాంగ్ తిరిగి వచ్చాక తన దగ్గర ఉన్న డబ్బుతో మళ్ళీ హౌంగ్ కుటుంబం నుండి మళ్ళీ నేల కొంటాడు. ఆ ఊరిలోనే పెద్ద ధనవంతుడిగా మారతాడు. ఆ ఊరిలో ధనవంతుల్ని బందిపోటు దొంగలు దోచుకుంటున్న సమయం అది. అతని సంపదను చూసిన అతని బాబాయి భార్య,కొడుకు తో తిరిగి అతని దగ్గరకు వస్తాడు. బాబాయి కూడా బందిపోట్లలో ఒకడని తెలుసుకున్న వాంగ్ ఇక తప్పని పరిస్థితుల్లో వారిని తన ఇంట్లో ఉంచుకుంటాడు. ఓ లాన్ కవలలకు (అబ్బాయి ,అమ్మాయి )జన్మనిస్తుంది. వాంగ్ ఆ ఊరిలో ఉన్న లోటస్ అనే వేశ్యతో సంబంధం పెట్టుకుంటాడు. తర్వాత ఆమెతో అతని సంబంధం గాఢంగా మారాక ఓ లాన్ దొంగతనం చేసి దాచుకున్న రెండు ముత్యాలను కూడా ఆమె నుండి తీసుకుని లోటస్ కు ఇస్తాడు. ఆ తర్వాత తన పిన్నితో మంతనాలు జరిపించి లోటస్ ను కొనుక్కుంటాడు.ఆమె కోసం తన ఇంట్లోనే ప్రత్యేకంగా భవనంలా కట్టిస్తాడు.ఆమెకు సకల సౌకర్యాలు ఉండేలా చూస్తాడు. లోటస్ తనతో పాటు హనాగ్ కుటుం బంలో పెద్ద బానిసగా ఉన్న స్త్రీని కూడా తనతో పాటు తెచ్చుకుంటుంది.లోటస్ రాకతో ఓ లాన్ పూర్తిగా స్థబ్దుగా మారిపోతుంది. వాంగ్ పెద్ద కొడుకును,రెండో కొడుకును చదివిస్తాడు.వాంగ్ పెద్ద కూతురుకు మనస్థిమి తం సరిగా ఉండదు. లోటస్ పీచ్ అనే బానిసను వాంగ్ ద్వారా కొనుక్కుంటుంది.వాంగ్ కూడా ఈ ప్రక్రియలో ఎందరో బానిసలను కొంటాడు.వాంగ్ పెద్ద కొడుకు క్రమేపీ లోటస్ వైపు ఆకర్షితుడ వుతాడు. అందుకనే అతన్ని పట్టణానికి పంపేస్తాడు. ఓ లాన్ ఆరోగ్యం పూర్తిగా దెబ్బ తింటుంది. ఆ తర్వాత ఆమె మరణించే లోపు పెద్ద కొడుకు వివాహం చేయమని పట్టుబట్టడంతో అలానే జరిపిస్తాడు. ఆ తర్వాత ఆమె మరణిస్తుంది.ఆమె మరణించిన తర్వాతి రోజే వాంగ్ తండ్రి కూడా మరణిస్తాడు. తర్వాత పెద్ద కొడుకు సలహాపై హౌంగ్ కుటుంబాపు కోటను అద్దెకు తీసుకుంటాడు వాంగ్. తన సొంత ఇంట్లో బాబాయి,పిన్నిలను ఉంచుతాడు.వారి కొడుకు ఆర్మీలో చేరతాడు. వాంగ్ వారికి ఎక్కువ మోతాదులో మత్తు పదార్థాలు ఇస్తాడు.

వాంగ్ పెద్ద కొడుకు విలాసవంతుడు. రెండో కొడుకు పొదుపరి. వాంగ్ పెద్ద కొడుకు పట్నపు అమ్మాయిని పెళ్లి చేసుకుంటే రెండో కొడుకు పల్లెటూరి అమ్మాయిని వివాహం చేసుకుంటాడు. వాంగ్ మొదటి కొడుకు చదువుకున్న వాడిగా, రెండో కొడుకు వ్యాపారవేత్తగా ఉంటారు. మూడో కొడుకును తనలా రైతును చేద్దామని నిర్ణయించుకుంటాడు. కానీ వాంగ్ పెద్ద కొడుకు ఆ నిర్ణయాన్ని అతనికే వదిలెయ్యమని చెప్పడంతో మూడో కొడుకుకే నిర్ణయాన్ని వాంగ్ వదిలేస్తాడు.

ఆ తర్వాత వాంగ్ బాబాయి మరణిస్తాడు. వాంగ్ బాబాయి కొడుకు తిరిగి వస్తాడు.అతనితో పాటు మిలిటరీ వాళ్ళు కూడా వస్తారు. వారికి పీచ్ నచ్చుతుంది.కానీ వాంగ్ ను వేడుకోవడంతో అతను దయ తలచి ఆమెను వారి నుండి తప్పించడానికి ఆమెకు రోగాలున్నాయని చెప్పమని సలహా ఇవ్వడంతో దానిని పాటించి వారి బారి నుండి తప్పించుకుంటుంది పీచ్. వాంగ్ రెండో కూతురు మీద కూడా అతని బాబాయి కొడుకు కన్ను పడటంతో ఆమెను కూడా పెళ్లి చేసి పంపేస్తాడు వాంగ్.వాంగ్ కుటుంబంలో ఉన్న బానిసల్లో పీచ్ గొప్ప అందగత్తె. తర్వాత కొంత కాలానికి వాంగ్ బాబాయి కొడుకు,అతనితో పాటు వచ్చినవారు వెళ్ళిపోతారు. వాంగ్ మూడో కొడుకు కూడా పీచ్ ను ఇష్టపడతాడు.పీచ్ వాంగ్ ను ఇష్టపడుతుంది.పీచ్ తో వాంగ్ కు క్రమేపీ శారీరక సంబంధం ఏర్పడుతుంది. దీనివల్ల లోటస్ కు,వాంగ్ కు మధ్య విభేధాలు వస్తాయి. వాంగ్ తన తర్వాత తన పెద్ద కూతురు పరిస్థితి ఏమవుతుందో అని ఆలోచించి ,తాను లేకపోతే ఆమెను ఎవరు పట్టించుకోరని భావించి పీచ్ ను నమ్మి,ఒకవేళ తానుచనిపోతే తన పెద్ద కూతురికి విషం ఇచ్చి చంపమని చెప్తాడు వాంగ్.తర్వాత వాంగ్ మూడో కొడుకు సైనికుడిగా మారడానికి ఇంటి నుండి వెళ్ళిపోతాడు. ఆ తర్వాత వాంగ్ కు తనకు కూడా అంతిమ ఘడియలు వచ్చాయని తెలుసుకుని తన సొంత ఇంటికి కొందరు పని వాళ్ళతో ,పీచ్ తో ,పెద్ద కూతురితో కలిసి వెళ్ళిపోతాడు. తన తండ్రికి ఉన్న నేలను అమ్మి పంచుకో వాలని ఇద్దరు కొడుకులు నిర్ణయించుకుంటారు. అప్పటికే వాంగ్ చావు బ్రతుకులా మధ్య ఉంటాడు. తండ్రికి తమ నిర్ణయం చెప్తారు కొడుకులు.తండ్రి ఒప్పుకోడు. కానీ వారి నిర్ణయం మారదనే అంతర్లీన సందేశంతో నవల ముగుస్తుంది.

నవల ప్రారంభంలో హౌంగ్ కుటుంబంలోని ఓ బానిసను కొనుక్కుని వివాహం చేసుకునే స్థాయిలో ఉన్న వాంగ్ ఆ తర్వాత ఆ కుటుంబాపు భూమి కొనుక్కునే స్థాయికి ఎదిగాడు.ఎన్ని కష్టాలు వచ్చినా,కరువు కాటకాల బారిన పడినా సరే ఏ నాడు భూమిని అమ్మే ప్రయత్నం చేయలేదు. ఎప్పుడు భూమిని పెంచుకునే క్రమంలోనే ఉన్నాడు.కానీ అవసాన దశలో అతని కొడుకులు ఆ భూమిని నిలుపుకునే ప్రయత్నం చెయ్యకపోగా దానిని అమ్మాలనే నిర్ణయంతో ఉన్నారు. మనిషి ఎంత తాపత్రయ పడినా,తన చేతుల్లో లేని విషయాన్ని ఏం చేయలేడని ఇక్కడ స్పష్టం అవుతుంది.

అలాగే వాంగ్ మొదట కుటుంబం ఆకలితో ఉన్నప్పుడూ తమకున్న ఎద్దును కూడా చంపలేని సున్నిత మనస్కుడు.కానీ తనతో భార్యగా వచ్చిన దగ్గర నుండి గొడ్డు చాకిరి చేసి,అతనికి పొలం నిలుపుకోవడంలో,లాభాలు రావడంలో ప్రధాన పాత్ర పోషించిన భార్య విషయంలో మాత్రం ఆ మాత్రం దయ చూపించలేకపోయాడు. చివరి రోజుల్లో ఇంకో అమ్మాయిని తీసుకువచ్చి తాను చిన్నప్పటి నుండి పెరిగిన బానిస మనసును మళ్ళీ ఆమె మనసులో ప్రవేశపెట్టాడు.మొదట్లో ఆమె పెద్ద వారికి బానిస అయింతే,చివర్లో భర్తకు బానిసలా ,కుటుంబానికి బానిసలా పని చేసింది. పెళ్ళి అయిన తర్వాత కూడా ఆమె అంతే చాకిరి చేసినా అది తన కుటుంబం కోసం అని సర్ది చెప్పుకున్నా,భర్త ఇంకో స్త్రీని తీసుకురావడం అన్నది ఆమెకున్న యదార్ధ స్థానాన్ని ఆమెకు గుర్తు చేసినట్లైంది. చివర్లో వాంగ్ ఆమె పట్ల పశ్చాత్తాప పడ్డ అది నిరుపయోగమే అయ్యింది.

తన జీవితమే భూమి అని భావించి ఎన్ని కష్టాలు వచ్చిన దానిని మాత్రం అమ్మకుండా ఉన్న వాంగ్ చివరకు కొడుకుల హయాంలోకి వచ్చేసరికి ఏమి చేయలేని పరిస్థితుల్లో ఉంటాడు. దీనికి కొనసాగింపుగా సన్స్ ,ఏ హౌస్ డివైడెడ్ నవలలు కూడా వచ్చాయి.ఈ నవల చదువుతూనే పూర్తిగా వాంగ్ కుటుంబ ఆవరణలోనే మనము ఉన్నామనే భావన కలుగుతుంది. తన ఉనికిని నిలుపుకోవాలనే తపన మనిషిలో ఎంత గాఢంగా ఉంటుందో వాంగ్ పాత్ర స్పష్టం చేస్తుంది. అలాగే సంపద మనుషుల్ని ఎలా సోమరిపోతుల్ని చేస్తుంది హౌంగ్ కుటుంబం తెలుపుతుంది. కానీ హౌంగ్ కుటుంబం లానే వాంగ్ కుటుంబం కూడా అదే మార్గంలో పయనించడం అన్నది మనిషి సంపాదించిన సంపద ఇంకే పరిస్థితులను తనతో తీసుకువస్తుందో స్పష్టం చేస్తుంది. బక్ శైలి,కథాంశం ,నడిపిన తీరు నవలను ఎక్కడ బోర్ కొట్టకుండా చదివింపజేస్తాయి.మీకు వీలుంటే తప్పక ఈ క్లాసిక్ చదవండి.

**తేజస్వి - హైదరాబాద్**

## పుస్తకాల తోటలో..32
**డా:అమ్మిన@77298 83223**

సిరిసిల్ల సాహితీ రాణి, పరిశోధక శిరోమణి, డా: కందిపి రాణి ప్రసాద్ తెలుగు బాలసాహిత్యపు వెలుగులా పలు ప్రక్రియల్లో సుసంపన్నం చెందారు, నూతన విధానంలో తెలుగు బాలసాహిత్యాన్ని కొత్తదారులు తొక్కిస్తూ ఆధునిక బాలసాహిత్యాన్ని అందిస్తున్నారు, అందులో భాగంగానే "స్వీటీ మిల్కీ ఓ చిలుక" అనే బాలల కథా సంపుటి వెలువరించారు.

దీనిలోని16 కథలు బాలల మనస్తత్వాలకు దగ్గరగా ఉండి చక్కని వినోదం ఎంచక్కని సందేశాలు కలబోతగా సాగాయి.

కష్టాల వెంట సుఖాలు ప్రతివారికి కామనే..! అనే చక్కని హితోపదేశం చేసిన కథ "విత్తనవిలాపం", ఐకమత్యంలోని గొప్పతనం చాటిన "దంతాల దర్పం" కథలో ఒంటరి నాలుకను ఎగతాళి చేసిన దంతాలకు ఎలాంటి గర్వభంగం జరిగిందో తెలియాలి అంటే ఆ కథ చదవాల్సిందే మరి..!!

చిరు హాస్యం చిలకరిస్తూ జీవ కారుణ్యం మనుషులందరికీ అత్యవసరం అని చెబుతూ మనుషులలోని విశ్వాసలేమికి చురక వేస్తుంది "విశ్వాసం లేని మనుషులు" కథ ,

పశుపక్షాదులకుండే విశ్వాసం కారుణ్యం గురించి కళ్లకు కడుతూ.. పిల్లలకు చిన్న వయసులోనే జీవ కారుణ్యం గురించిన అవగాహన కలిగించే మంచి విలువైన కథ "స్వీటీ మిల్కీ ఓ చిలుక" ఆపద నుంచి కాపాడి తనకు ప్రాణం విక్ష పెట్టిన కుటుంబాన్ని వీడి ఉండలేక చివరికి తన సొంత తల్లి తండ్రిని దూరం చేసుకోవడానికి సిద్ధపడ్డ త్యాగజీవి రామచిలుక వృత్తాంతం తెలుసుకోవాలి అంటే ఈ "స్వీటీ మిల్కీ.... "కథ విధిగా చదవాలి.

పిల్లలకు స్వేచ్ఛ అలాగే అల్లరి అవసరమే..!! కానీ ఏదైనా హద్దులు మీరితే అన్ని ప్రమాదాలే అవుతాయి అని నగ్న సత్యం చాటిన చక్కని సందేశాత్మక చిరు కథ "అల్లరి కోతి"

పుస్తక పఠనం వల్ల కలిగే లాభాలు తెలుపుతూ ప్రతి జీవి ఏదో ఒక గొప్పతనం కలిగి ఉంటుందని అది తెలియక.. కేవలం తమలోని ..
గొప్ప గుణం చూసి మిడిసిపాటు తనంతో వారు చేసే హేళనలను అసలు పట్టించుకోరాదు అనే మంచి భరోసా అందించింది "పొట్లకాయ పొగరు" కథ,




పొడవైన పొట్లకాయ, పొట్టి దొండకాయను ఎలా హేళన చేసింది, దానికి కాకరకాయ ఎలాంటి ఓదార్పును ఇచ్చి, నిజం చెబుతుందో ఈ కథ చదివి తెలుసుకోవచ్చు.

పెద్దల మాటలు పెడచెవిన పెడితే ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయో తెలియజేసిన "పిల్ల దోమలు" కథ, సమాజ హితం కోరి చేసే కొన్ని ఆవిష్కరణలు, వస్తువులు, అదుపుతప్పి వినియోగదారుల మందబుద్ధి కారణంగా ఎలాంటి ప్రమాద కారకాలుగా మారిపోతున్నాయో.... తెలియాలి అంటే "చెట్టు దిగులు" కథ ఆసాంతం చదివి తీరాలి.

ఆధునిక సాహిత్యానికి అద్దం పట్టేలా కథల పేర్లు, పాత్రోచితమైన నవీన భాష, కలగలిపి నిజమైన ఆధునిక తెలుగు బాలసాహిత్యం అద్దుకున్న కమ్మని కథలు రాసిన డాక్టర్ కందేపి నిండు అభినందనీయురాలు.

**స్వీటీ మిల్కీ ఓ చిలుక (బాలల కథల సంపుటి)**
**పేజీలు:64, వెల:70/- రూ, ప్రతులకు: రచయిత్రి, సృజన పిల్లల ఆసుపత్రి,**
**పాత బస్టాండ్ వద్ద, సిరిసిల్ల- 505 301**
**సెల్: 98661 60378.**

## హెడ్గేవార్ స్మారక చిహ్నం వద్ద ప్రధాని మోడీ నివాళులు

నాగపూర్, నాగ్పూర్లోని ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు కెబి హెడ్గేవార్ స్మారక చిహ్నం వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళులర్పించారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కూడా ఇక్కడ ఉన్నారు.మార్చి 30, 2025 ఆదివారం, నాగ్పూర్లోని ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు కెబి హెడ్గేవార్ స్మారక చిహ్నం వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళులర్పించారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కూడా ఇక్కడ ఉన్నారు ఎ ఫోటో క్రెడిట్: పిటిఐప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం (మార్చి 30, 2025) నాగ్పూర్లోని డాక్టర్ హెడ్గేవార్ స్మృతి మందిర్ను సందర్శించి, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (%=ూా%) వ్యవస్థాపకుడు కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ మరియు రెండవ సర్సంఘచాలక్ (చీఫ్) %మీా% గోల్వాల్కర్లకు అంకితం చేసిన స్మారక చిహ్నాల వద్ద నివాళులర్పించారు.
ఆర్ఎస్ఎస్ పరిపాలనా ప్రధాన కార్యాలయం రేషింబాగ్లోని స్మృతి మందిర్ను మోడీ సందర్శించిన సందర్భంగా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, సంఘ్ మాజీ ప్రధాన కార్యదర్శి సురేష్ భయ్యాజీ జోషి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఇద్దరూ నాగ్పూర్కు చెందినవారు.
స్మారక చిహ్నం వద్ద ఉన్న స్మృతి భవన్లో శ్రీ మోదీ ఆర్ఎస్ఎస్ పదాధికారులతో సమావేశమై వారితో గ్రూప్ ఫోటోలు దిగారు. ఈ స్మారక చిహ్నాలు భారతీయ సంస్కృతి, జాతీయవాదం మరియు సంస్థ విలువలకు అంకితం చేయబడ్డాయి అని మోదీ వేదిక వద్ద ఉన్న సందేశ పుస్తకంలో హిందీలో రాశారు."ఆర్ఎస్ఎస్ యొక్క రెండు బలమైన స్తంభాల స్మారకం దేశ సేవకు తమను తాము అంకితం చేసుకున్న లక్షలాది స్వయంసేవకులకు ప్రేరణ" అని ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు."పరమ పూజనీయ డాక్టర్ హెడ్గేవార్ మరియు పూజ్య గురూజీ జ్ఞాపకాలను స్మృతి మందిర్ని సందర్శించడం నాకు చాలా ఆనందంగా ఉంది" అని ఆయన చెప్పారు. మోదీ పర్యటన, సంఘ్ ప్రతిపాద కార్యక్రమంతో సమానంగా జరుగుతుంది, ఇది హిందూ నూతన సంవత్సర ప్రారంభమైన గుడి పద్వాను సూచిస్తుంది.ప్రధానమంత్రి అయిన తర్వాత ఆయన మొదటిసారి స్మారక చిహ్నాన్ని సందర్శించారు.



# ఆధునిక ‘అక్షయ వటవృక్షం’ ఆర్ఎస్ఎస్

**దేశనిర్మాణం, సమాజ సేవ, సంస్కృతీ పరిరక్షణలో సంస్థ - విశిష్ట సేవలందిస్తున్న ఆర్ఎస్ఎస్ వలంటీర్లుం**

**. నాగపూర్లో మాధవ్ నేత్రాలయ ప్రీమియం సెంటరు శంకుస్థాపన చేసిన ప్రధాని -2047కల్లా వికసిత్ భారత్ సాకారం**



నాగపూర్: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ను భారతీయ సజీవ సంస్కృతికి చిహ్నమైన ఆధునిక “అక్షయ వటవృక్షం”గా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. దేశానికి ఆర్ఎస్ఎస్ వలంటీర్లు చేస్తున్న నిస్వర్థ సేవలను కొనియాడారు. దేశనిర్మాణం, సమాజ సేవ, సంస్కృతీ పరిరక్షణలో విశిష్ట సేవలందిస్తున్నారని అన్నారు. నాగపూర్లోని మాధవ్ నేత్రాలయ ప్రీమియం సెంటర్కు ప్రధాని ఆదివారంనాడు శంకుస్థాపన చేశారు.ఆర్ఎస్ఎస్ విశిష్టతను ప్రధాని వివరిస్తూ... ‘‘వందేళ్ల క్రితం నాటిన సిద్ధాంతాల విత్తనాలు ఈ నాడు వటవక్షంలా ప్రపంచ ముందున్నాయి. సిద్ధాంతాలు పతాకస్థాయికి చేరుకోగా, లక్షలు, కోట్ల మంది స్వయం సేవకులు ఈ వటవృక్షానికి కొమ్మలు. ఇది మామూలు వటవృక్షం కాదు. భారతీయ సంస్కృతికి చిహ్నమైన ఆధునిక వటవృక్షం” అని అన్నారు.గుడి పద్వా (మరాఠీ నూతన సంవత్సర పండుగ) సందర్భంగా ప్రజలందరికీ ప్రధాని శుభాకాంక్షలు తెలిపారు. ‘‘వరుస పండుగల సీజన్ ఇది. గుడి పద్వా, ఉగాది, నవ్రేహ్ (కశ్మీరీ హిందూ నూతన సంవత్సరం) పండుగలను దేశవ్యాప్తంగా ప్రజలు ఎంతో ఉత్సాహంగా జరుపుకొంటున్నారు. ఇదే ఏడాది ఆర్ఎస్ఎస్ శతాబ్ది సంవత్సరం కూడా వచ్చింది. స్మృతి మందిర్కు నివాళులర్పించే మహదవకాశం నాకు వచ్చింది. ఇటీవలే మనం 75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలను జరుపుకొన్నాం. వచ్చే నెలలో బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవం ఉంది. నవరాత్రి, ఇతర పండుగల సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్ను” అని ప్రధాని అన్నారు.




సూత్రాలు జాతీయ చైతన్యాన్ని కాపాడటమే” అని ఆయన అభివర్ణించారు. ప్రపంచ దేశాలకు భారత్ మార్గదర్శనం చేయనుందన్నారు మోదీ. దేశ అభివృద్ధి మన కళ్లముందే సాకారం అవుతోందన్నారు. మయన్మార్ భూకంప బాధితులకు భారత్ నుంచే తొలి సాయం అందిందన్నారు. కోవిడ్ సమయంలోనూ ప్రపంచానికి భారత్ అండగా నిలిచిందని గుర్తు చేశారు మోదీ. “ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా కోట్లాది మంది ఉచిత వైద్య చికిత్స పొందుతున్నారు. దేశంలోని పౌరులందరికీ మంచి ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూసుకోవడమే మా ప్రాధాన్యత. దేశంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు వేలాది జనఔషధి కేంద్రాలు సరసమైన ధరలకు మందులను అందిస్తున్నాయి. దీనివల్ల దేశ ప్రజలకు వేల కోట్ల రూపాయలు ఆదా అవుతోంది. గత 10 సంవత్సరాలలో, గ్రామాల్లో లక్షలాది ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు నిర్మించాం. ప్రజలు అక్కడ ప్రాథమిక చికిత్స పొందుతున్నారు” అని ప్రధాని మోదీ అన్నారు.
2047కల్లా వికసిత్ భారత్ సాకారం అవుతుందని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మన ముందు మరిన్ని మహత్తర లక్ష్యాలు ఉన్నాయన్నారు. మహారాష్ట్ర నాగ్పూర్లోని ఆర్ఎస్ ఎస్ కేంద్ర కార్యాలయాన్ని సందర్శించిన మోదీ.. స్మృతి మందిర్లో %=ూా% వ్యవస్థాపకులు హెడ్గేవార్, గోల్వాల్కర్కు నివాళులు అర్పించారు. దేశసేవ కోసం ముందడుగు వేయడానికి స్మృతి మందిర్ ప్రేరణనిస్తుందన్నారు మోదీ.
భారతదేశ అపర సంస్కృతికి ప్రతీక అయిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ను ఆధునిక అక్షయ వట వృక్షంగా మోదీ అభివర్ణించారు. దేశంలోని వివిధ రంగాలు, ప్రాంతాలలో ఆర్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకుల నిస్వార్థ సేవను ఆయన ప్రశంసించారు. జాతి నిర్మాణం, సామాజిక సేవ, సాంస్కృతిక పరిరక్షణలో ఆర్ఎస్ఎస్ పాత్రను ఆయన కొనియాడారు. ‘100 సంవత్సరాల క్రితం నాటిన ఆలోచనలు నేటి ప్రపంచం ముందు అరటి చెట్లు లాంటివి. లక్షలాది కోట్ల స్వచ్ఛంద సేవకులు దాని శాఖలు. ఆర్ఎస్ఎస్ భారతదేశ అమర సంస్కృతికి చెందిన ఆధునిక ‘అక్షయ వట వృక్షం’ లాంటిది” అని ప్రధాని మోదీ అన్నారు.గుడి పద్వా సందర్భంగా ఆయన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. “చాలా పవిత్రమైన పండుగలు ప్రారంభమవుతున్నాయి. భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో గుడి పద్వా, ఉగాది, నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నారు. ఈ సంవత్సరం ఆర్ఎస్ఎస్ శతాబ్ది సంవత్సరం. స్మృతి మందిర్లో నివాళులు అర్పించే అవకాశం లభించింది. ఇటీవలే మనం 75 సంవత్సరాల భారత స్వాతంత్ర్యాన్ని జరుపుకున్నాం. వచ్చే నెల బి.ఆర్.అంబేద్కర్ జయంతి” అని ఆయన అన్నారు.
అత్యంత పేదలకు అత్యుత్తమ వైద్య చికిత్స అందించడం ప్రభుత్వ విధానం అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు నాణ్యమైన వైద్య సదుపాయాలను అందించే లక్ష్యంతో చేపట్టిన వివిధ కార్యక్రమాలను ఆయన ప్రస్తావిస్తూ, సరసమైన ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం నిబద్ధతను ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.
2014లో నాగ్పూర్లో స్థాపించిన మాధవ్ నేత్రాలయ కంటి సంస్థ పరిశోధన కేంద్రం, నాగ్పూర్లోని ప్రముఖ సూపర్-స్పెషాలిటీ కంటి సంరక్షణ కేంద్రంగా సేవలందిస్తోంది. దీనిని దివంగత ఆర్ఎస్ఎస్ చీఫ్ మాధవరావు సదాశివరావు గోల్వాల్కర్ అలియాస్ గురూజీ జ్ఞాపకార్థం స్థాపించారు. 250 పడకల ఆసుపత్రి. 14 ఔట్ పేషెంట్ విభాగాలు (%ూాణ%లు), 14 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లను కలిగి ఉన్న ఈ ప్రాజెక్ట్, ప్రజలకు సరసమైన, ప్రపంచ స్థాయి కంటి సంరక్షణ సేవలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.




**మాధవ్ నేత్రాలయ భవంతికి శంకుస్థాపన :** మాధవ్ నేత్రాలయ ఐ ఇన్స్టిట్యూట్ అండ్ రీసెర్చ్ సెంటర్లో కొత్తగా ఎక్స్టెన్షన్ బిల్డింగ్కు ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి తదితరులు పాల్గొన్నారు. నాగపూర్లోని సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ సెంటర్ను 2014లో దివంగత ఆర్ఎస్ఎస్ చీఫ్ మాధవరావు సదాశివరావు గోల్వాల్కర్ అలియాస్ గురూజీ స్మృత్యర్థం నిర్మించారు. కొత్త ప్రాజెక్టుతో 250 పడకల ఆసుపత్రిగా, 14 ఔట్పేషెంట్ డిపార్ట్మెంట్స్, 14 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లతో ప్రపంచ స్థాయి వైద్య సేవలు చవకగా అందుబాటులోకి రానున్నాయి.
కంటి ఆసుపత్రి కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, ‘భారతదేశ సంస్కృతి, ఆధునీకరణకు ఆర్ఎస్ఎస్ మర్రి చెట్టు లాంటిది. దాని ఆదర్శాలు,



## బడా వ్యాపారవేత్తలకు
# రూ.16 లక్షల కోట్లు రుణ మాఫీ

**దీంతో సంక్షోభంలో కూరుకున్న దేశం**

**. కేంద్రంపై రాహుల్ దాడి**



న్యూఢిల్లీః ప్రతిపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ బీజేపీపై మరోసారి విరుచుకుపడ్డారు. బీజేపీ ప్రభుత్వ తీరువల్లే బ్యాంకింగ్ రంగం సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. క్రోనిజం, నిధుల దుర్వినియోగం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ఆర్థిక దుర్వినియోగం వల్ల సంక్షోభం పరిస్థితులు ఉన్నాయన్నారు. దీంతో ఒత్తిడి, కఠినమైన పని పరిస్థితులను జూనియర్ ఉద్యోగులు భరించాల్సి వస్తోందన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.“ బీజేపీ ప్రభుత్వం తన బిలియనీర్ స్నేహితుల కోసం రూ. 16 లక్షల కోట్లను మాఫీ చేసింది. ప్రభుత్వ ఆర్థిక దుర్వినియోగం దేశవ్యాప్తంగా వేలాది మంది నిజాయితీపరులైన వృత్తి నిపుణులను ప్రభావితం చేస్తుంది.” అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఐసీఐసీఐ బ్యాంక్ మాజీ ప్రతినిధి బృందంతో జరిగిన సమావేశానికి సంబంధించిన వీడియోని షేర్ చేశారు. నిర్వహణ లోపాల వల్ల వీరంతా నష్టపోయారని చెప్పారు. కాంగ్రెస్ ఇలాంటి శ్రామిక శక్తుల నిపుణుల కోసం పోరాడుతుందన్నారు. పనిలో వేధింపులు, దోపిడీని అంతం చేస్తామని చెప్పారు. “మీరు ఇలాంటి అన్యాయాన్ని ఎదుర్కొన్న వర్కింగ్ ప్రొఫెషనల్ అయితే %ష్ట్రజూం://త్రుఢ్రబశ్రీస్త్రుఅస్త్రఱ.అఅ/ఖుఱుఓఏ-ష్ఠుతీథ్ఎఱ% కి మీ ఆవేదనను నాతో పంచుకోండి” అని రాహుల్ గాంధీ పోస్టు చేశారు.
**ఐసీఐసీఐ బ్యాంకు ఉద్యోగుల సమస్యలపై :** ఐసీఐసీఐ బ్యాంక్ అన్యాయంగా తమను తొలగించిందని ఆరోపిస్తున్న ఉద్యోగులు బృందం శుక్రవారం రాహుల్ గాంధీని కలిసింది. 782 మంది ఐసీఐసీఐ బ్యాంక్ మాజీ ఉద్యోగుల తరుపున ఒక ప్రతినిధి బృందం పార్లమెంట్లో తనతో సమావేశమైందని రాహుల్ గాంధీ చెప్పారు. “వీరి కథలు ఆందోళనకరమైన విషయాలను వెల్లడిస్తున్నాయి. కార్యాలయంలో వేధింపులు, బలవంతపు బదిలీలు, ఎన్పీఏ ఉల్లంఘించిన వారికి అనైతిక రుణాలను బహిర్గతం చేసినందుకు ప్రతీకారం, దురుద్దేశంతో తొలగింపులు, విషాదకరమైన సందర్భాల్లో ఇది ఆత్మహత్యకు దారి తీసింది” అని అన్నారు.
**ఆఫ్షోర్ మైనింగ్తో తీర ప్రాంత వాసులకు తీవ్ర నష్టం :** ఆఫ్షోర్ మైనింగ్ టెండర్ల విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు లేఖ ద్వారా తెలియజేశారు. కేరళ , అండమాన్ %డ% నికోబార్ గుజరాత్ తీర ప్రాంతాలలో ఆఫ్షోర్ మైనింగ్ టెండర్లకు అనుమతి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ప్రభుత్వ నిర్ణయం పట్ల వస్తున్న వ్యతిరేకతను చూపుతూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని మోడీకి లేఖ రాశారు.
దీని ద్వారా తీర ప్రాంతాలలో ఆఫ్షోర్ మైనింగ్ కు అనుమతించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండించారు. పర్యావరణ ప్రభావాన్ని అంచనా వేయకుండా ఆఫ్ షోర్ మైనింగ్ కు టెండర్లు వేసిన తీరుపై తీర ప్రాంత సంఘాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయని తెలియజేశారు. అలాగే లక్షలాది మంది మత్స్యకారులు తమ జీవనోపాధి, జీవన విధానంపై దాని ప్రభావం గురించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అంతేగాక అక్కడి వారితో ఎలాంటి సంప్రదింపులు లేకుండానే, తీర ప్రాంత వర్గాల దీర్ఘకాలిక సామాజిక -ఆర్థిక ప్రభావాన్ని అంచనా వేయకుండానే టెండర్లు జరిగాయని, మీ ఏకపక్ష చర్యకు వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. వాస్తవానికి కేరళ విశ్వవిద్యాలయం లోని ఆక్వాటిక్ బయాలజీ, ఫిషరీష్ విభాగానికి చెందిన బెరైన్ మానిటరింగ్ ల్యాబ్ సర్వే ఈ ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల కొల్లాంలో తీవ్ర ప్రభావం చూపుతోందని కనుగొన్నదని, దీని వల్ల కేరళలోని 11 లక్షల మందికి వృత్తి పరంగా, జీవన విధానం పరంగా తీవ్ర నష్టం వాటిల్లుతుందని చెప్పారు. కేంద్రం తీసుకున్న నిర్ణయంతో లక్షలాది మంది మత్స్య కారులు జీవనోపాధి కోల్పోతారని.. తీర ప్రాంతాల్లో నివసించే వారి జీవితాలు నాశనమవుతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకోసమే ఆఫ్షోర్ మైనింగ్ బ్లాక్ల కోసం జారీ చేసిన టెండర్లను రద్దు చేయాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకునే ముందు తీర ప్రాంతాల్లో నివసించే వారిని, మత్స్య కారులతో సంప్రదించాలని కోరారు.

# విశ్వ వ్యాప్తంగా ప్రతిబింబిస్తోన్న భారత సంస్కృతి

**మన్కీ బాత్ 120వ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని**

**తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు**

**ప్రజలనుద్దేశించి ప్రసంగించిన ప్కరధాని మోడీ**



దిల్లీ: విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ‘మన్కీ బాత్’ 120వ కార్యక్రమంలో ప్రధాని ఈ పండుగ ప్రాముఖ్యాన్ని వివరించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి తనకు ఉగాది శుభాకాంక్షలు అందాయని తెలిపారు. భారత్లోని ఆయా పండుగల గురించి ఆయన ప్రసంగించారు.
“భారత్లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి ఆయా భాషల్లో నాకు శుభాకాంక్షలు అందాయి. బిహార్, బెంగాల్, తమిళనాడు, గుజరాత్ ఇలా ఎన్నో ప్రాంతాల నుంచి లేఖలు వచ్చాయి. ఈ రోజు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉగాది.. మహారాష్ట్రలో గుడి పద్వా పేరుతో నూతన సంవత్సరానికి ప్రజలు ఆహ్వానం పలుకుతున్నారు. మరి కొన్ని రోజుల్లో అస్సాంలో రొంగాలి బిహు, బెంగాల్లో పొయిలా బోయిషాఖ్, కాశ్మీర్లో నవ్రేహ్ వేడుకలు చేసుకుంటారు. మన దేశం భిన్నత్వంతో కూడుకుంది” అని ప్రధాని పేర్కొన్నారు.
“వేర్వేరు ప్రాంతాల్లో పండుగలను రకరకాలుగా నిర్వహిస్తారు. అయినప్పటికీ భారత్ భిన్నత్వంలో ఏకత్వంగా ఉంటుంది. మన ఐక్యతను ఇలాంటి ప్రత్యేక సందర్భాలు చూపిస్తాయి. మనమంతా కలిసికట్టుగా ముందుకు వెళ్లే మార్గంలో ఐక్యతా స్ఫూర్తిని బలోపేతం చేస్తూనే ఉండాలి” అని ఆకాంక్షించారు. ఇటీవల మారిషస్ పర్యటనను మోదీ గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో భారతీయ సంస్కృతి ప్రతిబింబిస్తోందని అన్నారు.
“మారిషస్లోని గీత్ గవాయ్ ప్రదర్శన నన్ను ఆకట్టుకుంది. అక్కడి జరిగే ప్రదర్శనలు చూస్తే మన భారత మూలాలు ఇంకా ఉన్నాయని అవగతం అవుతోంది. ఎలాంటి తుపాను వచ్చినా మనల్ని నాశనం చేయలేదు. సుమారు 200 ఏళ్ల క్రితం భారత్ నుంచి ఎంతో మంది కార్మికులుగా మారిషస్ వెళ్లారు. కాలక్రమేణ చాలా మంది అక్కడే స్థిరపడ్డారు. వారికంటూ ప్రత్యేక గుర్తింపు సాధించారు. భారత్ మూలాలను కాపాడుతున్నారు. అదేవిధంగా గయానాలో కూడా చౌతల్ ప్రదర్శన అద్భుతంగా అనిపించింది. ఫిజి, సురినామ్లలో కూడా భారతీయ సంస్కృతి కనిపిస్తోంది” అని తెలిపిన మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఏడాది యోగా దినోత్సవం ‘వన్ ఎర్త్ వన్ హెల్త్’ థీమ్ను ఆయన వెల్లడించారు

## ఛత్తీస్గఢ్ లో మోడీ టూర్కు ముందు
# 50 మంది మావోలు లొంగుబాటు



ప్రధాని మోదీ ఆదివారం ఛత్తీస్ గఢ్ పర్యటనకు ముందు కీలక పరిణామం చోటుచేసుకుంది. 50 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. శనివారం సుక్మా జిల్లాలో భారీ ఎన్కౌంటర్ జరిగింది. దాదాపు 18 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఇలా మూడు నెలల కాలంలో మొత్తం 100 మందికిపైగా మావోయిస్టులు చనిపోయారు.అయితే ఆదివారం ప్రధాని మోదీ ఛత్తీస్గఢ్లో పర్యటించనున్నారు. ఈ మధ్య మావోయిస్టులకు వరుస దెబ్బలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో అనూహ్యంగా 50 మంది మావోయిస్టులు లొంగిపోవడం చర్చనీయ ాంశంగా మారింది. ఇదిలా ఉంటే ఇందులో 14 మంది మావోయిస్టులపై రూ.68 లక్షల రివార్డ్స్ ఉన్నాయి. ఒక్కొక్కరిపై దాదాపుగా రూ.5లక్షల వరకు రివార్డ్ ఉంది.ఛత్తీస్గఢ్లోని బీజాపూర్ జిల్లాలో ఆదివారం 50 మంది నక్సలైట్లు లొంగిపోయారని, వారిలో 14 మందిపై మొత్తం రూ.68 లక్షల రివార్డ్స్ ఉందని ఒక పోలీసు అధికారి తెలిపారు. ఉద్యమంలో ఏర్పడిన విభేదాలు కారణంగా లొంగిపోయినట్లు బీజాపూర్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జితేంద్ర కుమార్ యాదవ్ వెల్లడించారు. మావోలు సీఆర్పీఎఫ్ అధికారుల ముందు లొంగిపోయారని ఆయన తెలిపారు. ఆయుధాలు అప్పగించినట్లు తెలిపారు. ఇదిలా ఉంటే ఉద్యమం విడిచిపెట్టి ప్రజా స్రవంతిలోకి వచ్చే మావోలకు ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందని ఎస్పీ పేర్కొన్నారు.

**బీహార్ ను యూపీఏ నాశనం చేస్తే..**

# ఎన్డీఏ అభివృద్ధి చేసింది

**లాలూ ప్రసాద్ యాదవ్ ఫ్యామిలీపై అమిత్ షా విమర్శలు - బీహార్ ఎన్నికల ప్రచారం లో తీవ్ర వ్యాఖ్యలు**



గోపాల్ గంజ్ ః బీహార్ రాష్ట్రాన్ని యూపీఏ ప్రభుత్వం నాశనం చేస్తే.. ఎన్డీఏ ప్రభుత్వం మాత్రం అభివృద్ధి చేసి చూపించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ఈ ఏడాది చివర్లో బీహార్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం అమిత్ షా.. లాలూ ప్రసాద్ యాదవ్ సొంత జిల్లా గోపాల్గంజ్లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. లాలూ ప్రసాద్ యాదవ్ ఫ్యామిలీని ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. జంగిల్ రాజ్ కావాలా? డబుల్ ఇంజన్ ప్రభుత్వం కావాలా? బీహార్ ప్రజలు తేల్చుకోవాలని అమిత్ షా పిలుపునిచ్చారు. రెండు దశాబ్దాలుగా నితీష్ కుమార్ నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం పాలిస్తోందని.. రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందిందో ప్రజలకు తెలుసన్నారు. గతంలో ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ బీహార్ను నాశనం చేశారని విమర్శించారు. కానీ మోడీ ప్రభుత్వంలో మాత్రం రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ 65 ఏళ్లలో చేయలేనిది.. కేవలం 10 ఏళ్లలోనే మోడీ అభివృద్ధి చేసి చూపించారన్నారు. తిరిగి ఎన్డీఏ ప్రభుత్వాన్ని గెలిపిస్తే.. ఐదేళ్లలో బీహార్ను వరద రహిత రాష్ట్రంగా మారుస్తామని హామీ ఇచ్చారు. బీహార్ అభివృద్ధి కోసం కేంద్రం రూ.9 లక్షల కోట్లు కేటాయించిందని%ూ% 13 గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్వేలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. అలాగే రూ. 8,000 కోట్లతో ఏడు వంతెనలను నిర్మిస్తామని.. బీహార్లో ఒక మఖానా బోర్డును కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.
ప్రస్తుతం లాలూ తనయులు ముఖ్యమంత్రి పదవి కోసం పోటీ పడుతున్నారని.. కుమార్తె ఏమో పార్లమెంట్లో ఉన్నారని.. భార్య ఏమో శాసనమండలి సభ్యురాలిగా ఉన్నారని.. ఇలా కుటుంబాన్ని పదవుల్లో సెట్ చేసే పనిలో లాలూ బిజీగా ఉన్నారంటూ ధ్వజమెత్తారు. కానీ నరేంద్ర మోడీ మాత్రం యువకులు ఉద్యోగాలు ఇచ్చారన్నారు. మోడీ ప్రభుత్వం అయోధ్యలో రామాలయాన్ని నిర్మించిందని.. బీహార్లో కూడా సీతకు మాతా జానకికి ఆలయాన్ని నిర్మించాలని మోడీ ప్రభుత్వం యోచిస్తోందని అమిత్ షా అన్నారు.



# శ్రీమంతులే కాదు.. పేదలు తినాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: శ్రీమంతులు తినే సన్న బియ్యం.. ఇకపై పేదలూ తింటారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలోని హుజూర్ నగర్లో సన్న బియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సన్నబియ్యం.. శ్రీమంతులే కాదు పేదలు సైతం తినాలన్నారు. ఉగాది పర్వదినం వేళ..ఈ పథకాన్ని ప్రారంభించడం తనకు సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా అర్హులందరికీ తమ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. రేషన్ కార్డులోని సభ్యులు ఒక్కొక్కరికీ 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తామని తెలిపారు. ఆదివారం సూర్యాపేట్ జిల్లాలోని హుజూర్నగర్లో ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఉగాది పండగ రోజు ఈ పథకం ప్రారంభించడం తనకు సంతోషంగా ఉందన్నారు. పేదలకు కడుపు నిండా అన్నం పెట్టేందుకే ఈ సన్నబియ్యం పథకం అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.పండగలకే కాదు.. ప్రతిరోజూ పేదలకు తెల్ల అన్నం తినాలని ఆయన ఆకాంక్షించారు. పేదలకు ఆహార భద్రత కోసమే ప్రజాపంపిణీ వ్యవస్థ ఉందని పేర్కొన్నారు. పీడీఎస్ను 70 ఏళ్ల క్రితమే కాంగ్రెస్ అమలు చేసిందని.. దీనిని నాటి టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ కొనసాగించారని గుర్తు చేశారు. అయితే దొడ్డు బియ్యం ఇస్తే చాలా మంది అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలు దొడ్డు బియ్యం తినడం లేదని.. మిల్లర్ల మాఫియాలోకి వెళ్తోందని విమర్శించారు.

# బ్యాంకాక్ భూకంపం..

## క్షేమంగా తెలంగాణ ఎమ్మెల్యే కుటుంబం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బ్యాంకాక్లో చిక్కుకుపోయిన తెలంగాణ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ కుటుంబం క్షేమంగా ఇంటికి చేరుకున్నారు. పెళ్లికి హాజరు అవ్వడం కోసం మక్కన్ సింగ్ భార్యాబిడ్డలు బ్యాంకాక్ వెళ్లి.. అక్కడ భూకంప విధ్వంసంలో చిక్కుకున్నారు. తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకుని క్షేమంగా హైదరాబాద్ చేరుకున్నారు. థాయ్లాండ్, మయన్మార్ దేశాల్లో చోటు చేసుకున్న వరుస భూకంపాలు తీవ్ర విధ్వంసాన్ని మిగిల్చాయి. శుక్రవారం నాడు సంభవించిన భూకంపాల ధాటికి వందల నిర్మాణాలు కుప్పకూలాయి. మయన్మార్, థాయ్లాండ్ రెండు దేశాల్లో కలిపి వందల మంది మృతి చెందారు.. చాలా మంది గాయపడ్డారు. రెండు దేశాల ప్రభుత్వాలు సహాయక కార్యక్రమాలను కొనసాగిస్తున్నాయి. జనాలు భయంతో ప్రాణాలు గుప్పిట్లో పట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. తెలంగాణ రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ కుటుంబం బ్యాంకాక్లో చిక్కుకుపోయారు. వారు క్షేమంగా ఇంటికి చేరాలని ఎమ్మెల్యేతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు ప్రార్థించారు. వారి ఆకాంక్షలు ఫలించి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు. .తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకుని.. క్షేమంగా ఇంటికి చేరుకున్నారు. శనివారం మధ్యాహ్నం.. శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యారు. భార్యాబిడ్డలను రిసీవ్ చేసుకోవడానికి విమానాశ్రయానికి వచ్చిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను చూసి.. తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు క్షేమంగా తిరిగి రావడంతో ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కన్ సింగ్ భార్య మాట్లాడుతూ ఓ పెళ్లికి హాజరుకావడం కోసం నేను, నా కుమార్తె మానస, కుమారులు ప్రతీష్, నిధీష్లతో కలిసి బ్యాంకాక్ వెళ్లాము. అక్కడ నొవాటెల్ హోటల్లోని 35వ అంతస్తులని ఓ గదిలో దిగాం. శుక్రవారం ఉదయం అక్కడ భూకంపం వచ్చింది. వెంటనే స్పందించి.. నా బిడ్డలను తీసుకుని మెట్ల మార్గం గుండా వేగంగా బయటకు వచ్చాను. కానీ భూప్రకంపనల ధాటికి భవనం పైకప్పు పెచ్చులు ఊడిపోయాయి.. బిల్డింగ్ ఓ పక్కకు ఒరిగిపోయింది. మృత్యువు నుంచి తప్పించుకోలేమని అర్థం అయ్యింది. కానీ ఏదో ఆశతో బయటపడేందుకు ప్రయత్నాలు చేశాం. మా అదృష్టం బాగుంది.. ఎలాంటి ప్రమాదం లేకుండా బయటకు వచ్చాం. మేం బిల్డింగ్ నుంచి బయటకు రాగానే.. మా కళ్లెదుటే.. పేకమేడల్లా భవనాలు కూలిపోవడం చూసి షాక్కు గురయ్యాం. తిరిగి ఇండియా వస్తాము అనే ఆశ లేదు. కానీ మా అదృష్టం బాగుండి తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకుని ఇంటికి చేరుకున్నాం" అని ఎమ్మెల్యే భార్య తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.

### భద్రాద్రిలో నేటి నుంచి

# నవమి బ్రహ్మోత్సవాలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భద్రాచలంలో ఆదివారం వసంతపక్ష ప్రయుక్త నవహ్నిక శ్రీరామనవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరగనుంది. ఈ నేపథ్యంలో భద్రాచలాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఏప్రి ల్ 2న ధ్వజపట లేఖనం, 3న గరుఢాదివాసం, 4న అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, 5న ఎదుర్కోలు, 6న నవమి రోజున తిరుకల్యాణం, పునర్వసు దీక్ష ప్రారం భం కానుంది. ఏప్రిల్ 7న మహాపట్టాభిషేకం, 12న చక్రతీర్థం, శ్రీపుష్పయాగంతో ఉత్సవ సమాప్తి కానుంది. శ్రీరామనవమి, మహాపట్టాభిషేక మహోత్సవాలకు గవర్నర్, సీఎంలను ఆహ్వానిస్తూ అధికారులు రాజ పత్రాలను అందించనున్నారు.

దేశవ్యాప్త జనగణ చేపట్టాల్సిందే

### ఏప్రిల్ 1 నుంచి హుజురాబాద్ లో

# బీసీ ఆజాది నిరవధిక దీక్ష

### బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: దేశవ్యాప్త కుల గణన చేపట్టాలని, తెలంగాణ బీసీ బిల్ ను పార్లమెంట్లో ఆమోదించి, 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావంగా ఏప్రిల్ 1వ తేదీ నుంచి హుజరాబాద్ లో బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరవధిక రిలే నిరాహార దీక్షలను ఏర్పాటు చేసుకున్నట్లు బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్ తెలిపారు. ఈ దేశానికి వెన్నుముకగా ఉండి ఉత్పత్తి, శ్రామికవర్గాలుగా ఈ దేశాన్ని నడిపిస్తున్న బీసీ వర్గాలు నేటికీ వెనుకబడిన వర్గాలుగానే మిగిలి ఉన్నారని విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో నష్టపోతున్నారని జనాభాలో 52శాతానికి పైగా ఉన్న బీసీలకు అన్ని హక్కులు హరించబడుతున్నాయని అన్నారు, స్వాతంత్ర భారతదేశంలో బీసీలు బానిసలుగా మార్చబడ్డారని, విముక్తి చేయడానికి దేశవ్యాప్త స్వతంత్ర పోరాటాన్ని చేయాల్సిన పరిస్థితులు ఎదురైనాయని, బీసీల విముక్తికోసం బీసీ ఆజాది పోరాటం చేస్తున్నామని అన్నారు, ఏప్రిల్ ఒకటి వరకు స్పష్టత ఇవ్వని పక్షంలో ఆమరణ దీక్షకు దిగుతామని ప్రకటించారని ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం వల్ల ప్రాణాలకు తెగించి బీసీల కోసం ఢిల్లీలో పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ నేతకు మద్దతుగా రాష్ట్రవ్యాప్త పోరాటాన్ని చేయబోతున్నామని ఏప్రిల్ ఒకటి నుంచి హుజురాబాద్ లో నిరవధిక నిరాహార దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యసబట్టు మధుసూదన్ రాజు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుక మారి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు జినుకల లక్ష్మణరావు, గాజవెల్లి మనోహర్, ఇప్పకాయల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పరిపాలనలో ప్రజలకు న్యాయం జరుగుతుంది

### ● డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలనలో ప్రజలకు మేలు జరుగుతుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉన్నారు. ఆదివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన శ్రీ విశ్వావసు నామ ఉగాది వేడుకల కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, మంచి వర్షాలతో పాడి పంటలతో విలసిల్లాలని, పారిశ్రామీకీకరణ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా శాంతిభద్రతలతో మంచి పాలన అందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్తు మంత్రి మండలి మంచి సంకల్పంతో ముందుకు పోతున్నందున రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరుగుతుందనీ అన్నారు. పరిపాలనతో పాటు ప్రజలందరూ మధురానుభూతులతో తీపి చేదు కారం వగరు ఉప్పు పులుపు లాంటి రుచులతో ఉగాది పచ్చడిని ఎలా సేవిస్తామో అలాంటి షఢ్రుచులతో తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాలు ఆనందమయంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుకుంటున్నదన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ అన్ని రకాల వసతులు కల్పించాలని, అన్ని వర్గాల ప్రజలకు తగిన ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా యువత, వ్యవసాయం, పరిశ్రమలు, మహిళలు అభివృద్ధి చెందాలని ప్రభుత్వం మనస్ఫూర్తిగా కోరుకుంటున్నది. వారు అభివృద్ధికి చెందాలని ఆశిస్తూ అందుకు తగ్గట్టుగా బడ్జెట్ పెట్టడం జరిగిందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ వార్షిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా, ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పాలన ద్వారా తెలంగాణ రాష్ట్రం దేశంలో ఉన్న మిగత రాష్ట్రాలతో పాటు, ప్రపంచంతో పోటీ పడాలన్న ఆలోచనతో అనేక రకాలైన కార్యక్రమాలను తీసుకున్నాము. అందులో భాగంగానే ఫ్యూచర్ సిటీ నిర్మాణము, హైదరాబాద్ నగర అభివృద్ధితో పాటు అన్ని జిల్లాలను కలుపుతూ రీజనల్ రింగ్ రోడ్, కొత్త విమానాశ్రయాల నిర్మాణం చేయాలని రాష్ట్రంలో నివాసం ఉంటున్న ప్రజలందరి భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి



మంచి సంకల్పంతో పనిచేయడానికి ముందుకు పోతున్నదని తెలియజేస్తూ రాష్ట్ర ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, అద్భుతమైన ఆనందాలతో, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందే విధంగా విశ్వావసునామ ఉగాది సంవత్సరం అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.




ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్వర్ణాంధ్ర 2047 పది సూత్రాల్లో మొదటి సూత్రమైన 'జీరో పేదరికం-%ా%4' అనే కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభిస్తున్నామని సీఎం శ్రీ. నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మన రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా %ా%-4 ను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు, ప్రైవేటు రంగం మరియు ప్రభుత్వ విప్లవాత్మక భాగస్వామ్యంగా %ా%-4 పని చేస్తుందని సీఎం తెలిపారు.



# "జీరో పావర్టీ-P4" కార్యక్రమం ప్రారంభం

### రానున్న ఐదేళ్లలో పేదరికాన్ని నిర్మూలించే లక్ష్యం - "సమాజానికి తిరిగి ఇచ్చే సమయం వచ్చింది"

### రాష్ట్రంలో 20 లక్షల బంగారు కుటుంబాలకు కొత్త ఆశ - - ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

స్వర్ణ ఆంధ్రఏ2047 ప్రణాళిక లో భాగంగా ఆంధ్రప్రదేశ్ను %వి%2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్యంతో, జీరో పావర్టీ-%ా%4 ను రాష్ట్రం నిర్దేశించుకున్న "పదిసూత్రాలు" (10 మార్గదర్శక సిద్ధాంతాలు) లో అతి ముఖ్యమైన కార్యక్రమంగా ప్రభుత్వం అమలు చేస్తుందని సీఎం అన్నారు. సుసంపన్నమైన కుటుంబాలు (మార్గదర్శి) నేరుగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు (బంగారు కుటుంబం) మార్గదర్శకత్వం చేయడంతో పాటు వారికి ఆర్థిక సహాయం అందించడమే ధ్యేయంగా దత్తత కార్యక్రమాన్ని అమలు చేయనున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు పేదలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా సాయమందిస్తున్నప్పటికీని, ఈ విధానం ద్వారా సమూల పేదరిక నిర్మూలన సాధించడానికి అతి ముఖ్యమైన కార్యక్రమంగా గుర్తించినట్లు సీఎం పేర్కొన్నారు.

గౌరవనీయ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిజిటల్ ప్లాట్ఫామ్ను ) ప్రారంభిస్తూ, సంపన్న కుటుంబాల వారు ఎవరికి వారు కనీసం ఒక బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకోవాలని మరియు తమ నెట్వర్క్లో మరో ఐదుగురిని ఈ ఉద్యమంలో భాగస్వాములుగా చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం పిలుపునిచ్చారు."సంపన్నులుగా ఎదిగిన వారు సామాజిక మద్దతుతో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని, ఇప్పుడు, సమాజానికి తిరిగి ఇచ్చే సమయం వచ్చిందని, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు మన వంతు సాయం అందించాలని" సీఎం కోరారు.డిజిటల్ ప్లాట్ఫారమ్ ద్వారా మార్గదర్శి కుటుంబాలు తమ ప్రాంతం లేదా ఇతర ప్రాంతాల్లోని 20 లక్షలకు పైగా ఉన్న పేద కుటుంబాలను (బంగారు కుటుంబాలు) గుర్తించి దత్తత తీసుకోవచ్చున్నారు. సహాయం కావలసిన కుటుంబాలు కూడా ఈ ప్లాట్ఫారమ్ ద్వారా తమను తాము బంగారు కుటుంబంగా నమోదు చేసుకోవచ్చని వివరించారు. భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ మరియు ఐటీ మంత్రిత్వ శాఖ ద్వారా 'భాషిణి' భాషా సేవలను ఉపయోగిస్తూ ఈ వెబ్సైట్ అనువాద సేవలను అందిస్తుందని సీఎం తెలిపారు.ఈ కార్యక్రమం సంపన్న కుటుంబాలు మరియు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల మధ్య ప్రత్యక్ష సంబంధాల ద్వారా సమగ్ర అభివృద్ధి దిశగా వేస్తున్న ముఖ్యమైన అడుగుగా అభివర్ణించారు. ఆర్థిక సహాయం కంటే మరింత లోతైన సంబంధాలను పెంపొందించడం, పేదరికం నిర్మూలనకు స్థిరమైన మార్గాలను సృష్టిస్తుందని సీఎం అన్నారు.




# సెంట్రల్ వర్సిటీలో ఉద్రిక్తత

### నిరసన వ్యక్తం చేస్తున్న ఏబీవీపీ విద్యార్థులు - లాఠీ చార్జ్ చేసిన పోలీసులు

### పోలీసుల తీరును తప్పు పట్టిన కేంద్ర మంత్రి బండి సంజయ్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో ప్రతిష్టాత్మక హైదరాబాద్ యూనివర్సిటీ భూములను వేలం నిలిపివేయలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన కార్యక్రమం ఉద్రిక్తతకు దారి తీసింది. హైదరాబాద్ యూనివర్సిటీ భూములను వేలం నిలిపివేయాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఆ భూములను వేలం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ విద్యార్థుల ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున మోహరించిన పోలీసులు నిరసనకారులను అడ్డుకున్నారు. విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జ్ చేశారు. పోలీసులు అతిగా వ్యవహరించి హాస్టల్ రూములోకి వెళ్లి విద్యార్థులపై విచక్షణారహితంగా పోలీసుల దాడికి పాల్పడ్డారు. పలువురు విద్యార్థులను గుంజుకుపోయి వ్యాన్లలోకి ఎక్కించి అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని ఏబీవీపీ నాయకులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. పోలీసుల తీరుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులపై లాఠీఛార్జీ అమానుషం అని అన్నారు. ప్రభుత్వ భూములను తెగనమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా అని ప్రశ్నించారు. భావితరాలకు గజం జాగా కూడా మిగిల్చరా? పోలీసుల ద్వారా భయాందోళనలకు గురిచేసి కాంగ్రెస్ పాలన చేయాలనుకుంటోందనీ అన్నారు.

**వర్సిటీ భూములకే రక్షణ లేకపోతే ఎట్లా?**

ప్రతిష్టాత్మక సెంట్రల్ వర్సిటీని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తోందని, భూముల రక్షణ కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులపై ఇష్టానుసారం దాడి చేస్తారా? తక్షణమే అరెస్ట్ చేసిన విద్యార్థులను విడుదల చేయాలన్నారు. హెచ్ సీయూ భూముల వేలం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలనీ బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పండుగలు మన దేశ సంస్కృతిలో భాగం

### సమాజం బాగు కోసం తపనపడే వ్యక్తి వెంకయ్యనాయుడు - ట్రస్ట్ నడపడం అంటే సాధారణ విషయం కాదు - స్వర్ణ భారత్ ట్రస్ట్ యువతలో స్ఫూర్తిని నింపుతోంది

### విలువలు లేనివారితో పోరాడుతున్నందుకు ఆవేదనగా ఉంది - స్వర్ణభారత్ ట్రస్ట్ ఉగాది సంబరాల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి**

'పండుగలు అనేవి మనదేశ సంస్కృతి, వారసత్వంలో భాగమని, ఏ దేశంలో లేని కళలు, సంప్రదాయాలు మన దేశంలోనే ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఇతర దేశాల వారు కూడా మన సంప్రదాయాలు, సంస్కృతులను పాటిస్తున్నారంటే అది మన దేశ గొప్పతనమని అన్నారు. కృష్ణా జిల్లా ఆత్కూర్లోని స్వర్ణ భారత్ ట్రస్ట్ భవన్లో నిర్వహించిన ఉగాది సంబరాల్లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వర్ణ భారత్ ట్రస్ట్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు, మహిళలతో సీఎం కాసేపు ముచ్చటించారు. అనంతరం ప్రసంగించారు.

**సమాజం కోసం తపనపడే వ్యక్తి వెంకయ్య నాయుడు**

తెలుగువారి తొలి పండుగ ఉగాది. ఈ ఉగాది నుంచే మన తెలుగు వారి పండుగలు ప్రారంభమవుతాయి. కలిసికట్టుగా సమస్యలను ఎదుర్కొనే కుటుంబ వ్యవస్థ మన దేశానికి ఉంది. వెంకయ్య నాయుడు రాష్ట్రం, దేశం, సమాజం గురించి తపనపడే వ్యక్తి. నేను, వెంకయ్య నాయుడు ఒకేసారి ఎమ్మెల్యేలు అయ్యాం. అసెంబ్లీలో వెంకయ్య నాయుడు మైకు తీసుకుంటే గజగజలాడేవారు. అంచలంచెలుగా ఎదిగారు. ఇద్దరం ఒకే పార్టీలో లేకపోయినా ప్రజాహితం కోసం ఆలోచించాం. ఎన్టీఆర్ను సీఎంగా తొలగించినప్పుడు నేను అండగా నిలబడతానని వచ్చి 30 రోజులపాటు పోరాడి మళ్లీ ఎన్టీఆర్ సీఎం అయ్యాక ఇంటికి వెళ్లారు. సిద్ధాంతాలకు కట్టుబడి పని చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షునిగా, కేంద్రమంత్రిగా, ఉపరాష్ట్రపతిగా పని చేశారు. వెంకయ్యనాయుడు తన పిల్లలకు జీవనోపాధికి మాత్రమే సాయం చేశారు. ప్రజల కోసం ఆయన సృష్టించిన ఆస్తులను చూసి అభినందిస్తున్నాను.

**విలువలు లేని వారితో పోరాడుతుంటే తీవేదన కలుగుతోంది**

రానురాను విలువలు పడిపోతున్నాయని వెంకయ్య నాయుడు అన్నారు. నాకు కూడా అదే అనిపిస్తోంది. ఎన్టీఆర్, జ్యోతిబసు, వాజపేయ్, సమాజంలో విలువలు గల వ్యక్తులతో నేను పని చేశా. కానీ నేడు రాష్ట్రంలో ఎవరితో పోటీ పడుతున్నానో చూసుకుంటే నిరాశ కలుగుతోంది. కానీ ప్రజల కోసం నిరంతరంగా పని చేయాలి... నేను చివరి శ్వాస వరకు ప్రజల



కోసమే పని చేస్తా. ఒక ట్రస్ట్ నడపడం అంత తేలికైన వ్యవహారం కాదు. కానీ స్వర్ణ భారత్ ట్రస్ట్ను మహిళ అయిన దీపా వెంకట్ నడుపుతున్నారంటే అభినందించాలి. విద్యార్థులతో సమావేశమయ్యాను. ఎంట్రప్రెన్యూర్లు అవుతామని, ఉద్యోగాలు ఇస్తామని గ్రామాల్లోని యువత ఆలోచిస్తున్నారంటే ఇది స్వర్ణ భారత్ ట్రస్ట్ నింపిన స్ఫూర్తి. సంస్కృతి, సాంప్రదాయాలను భావి తరాలకు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నేను సీఎంగా ఉన్నప్పుడు ట్రస్ట్కు భూమి ఇవ్వండని కూడా వెంకయ్య నాయుడు అడగలేదు. ప్రభుత్వం నుంచి ఏమీ ఆశించకుండా అడగకుండా ట్రస్ట్ నడుపుతున్నారు. ఇక్కడ వివిధ విభాగాల్లో శిక్షణ తీసుకునేవారికి 90 శాతం ప్లేస్మెంట్ వస్తోంది. ప్రకృతి వ్యవసాయం, పాడి వంటి రంగాల్లో ఉత్తమ శిక్షణ ఇస్తున్నారు. 1991లో మన తెలుగువారైన పీవీ నరసింహారావు సంస్కరణలు తీసుకొచ్చి దేశ దశదిశ మార్చారు. ఎన్టీఆర్ సీఎం అయ్యాక ప్రభుత్వం అంటే పరిపాలనే కాదు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సరికొత్త పాలనకు శ్రీకారం చుట్టారు. నేను ఐటీని దూరదృష్టితో ప్రమోట్ చేశాను. ఈ రోజు రెండింతల ఆదాయం మనవాళ్లు సంపాదిస్తున్నారు.' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

# ఆయిల్ పామ్ రైతులకు మరో శుభవార్త

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రైతాంగం తలరాత ఆయిల్ పామ్ సాగుతో మారబోతోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాబోయే పదేళ్లలో ఇరవై లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుతో గ్రీన్ తెలంగాణగా మారనుందని తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ఖమ్మం జిల్లాలో తొలి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ స్థాపనకు అడుగులు పడ్డాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం నాడు వేంసూర్ మండలం కల్లూరు గూడెంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పాల్గొన్నారు. ఆయిల్ పామ్ రైతులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. మంచి పనులు మొదలు పెట్టినపుడు ఆటంకాలు ఉంటాయని చెప్పారు. దశాబ్దాల వేంసూరు సాగు నీటి కలను సాకారం చేసేలా ఎన్టీఆర్ కాలువ పూర్తి చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

సూర్య
హైదరాబాద్
సోమవారం
31 మార్చి 2025
8
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# ఫ్యాన్స్‌కి కిక్కిచ్చే 'హరిహరవీరమల్లు'



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌ని వెండితెర మీద చూడక చాలా రోజులు అవుతుంది. రాజకీయాలలోకి వచ్చాక పవన్ అసలు సినిమాలపై దృష్టి పెట్టడం లేదు. ఇక డిప్యూటీ సీఎం అయ్యాక ఇతర కార్యక్రమాలతో చాలా బిజీగా ఉంటున్నారు పవన్. దీంతో తాను కమిటైన సినిమాలు పూర్తి చేసేందుకు సమయం కుదరడం లేదు. పవన్ నటించి హరిహర వీరమల్లు చిత్రం ఈ నెలలో విడుదల కావల్సి ఉండగా, కొన్ని కారణాల వలన వాయిదా పడింది. మేలో రిలీజ్ అవుతుందని అన్నారు. అయితే ఉగాదిరోజు పవన్ కళ్యాణ్‌కి సంబంధించి ప్రత్యేక పోస్టర్ విడుదల చేస్తూ మే 9న హరిహర వీరమల్లు రిలీజ్ కాబోతుందని కన్‌ఫాం చేశారు. దీంతో పవన్ ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పవన్‌కల్యాణ్ కెరీర్‌లో తొలి ఫోక్‌లర్ మూవీ 'హరిహర వీరమల్లు' కాగా,ఈ చిత్రంలో పవన్ రాబిన్‌హుడ్ తరహా పాత్ర పోషిస్తున్నారు. ఉన్నవాళ్లను కొట్టి.. లేనివాళ్లకు పెట్టే ధీరోదాత్తుడిగా ఇందులో పవన్‌కల్యాణ్ కనిపించి అలరించనున్నారు. రెండు భాగాలుగా రూపొందుతోన్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లోని కొంత భాగాన్ని క్రిష్ జాగర్లమూడి తెరకెక్కించగా, మిగతా భాగానికి దర్శకుడు జ్యోతికృష్ణ. ఏళ్ల తరబడి చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్రం ఎప్పుడెప్పుడు పూర్తవుతుందా? ఎప్పుడు విడుదల అవుతుందా? అని పవన్ అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. నిజానికి ఈ సినిమా ఈ నెల 28నే విడుదల కావాలి. కానీ షూటింగ్ ఆలస్యం వల్ల రిలీజ్ డేట్‌ని మే 9కి వాయిదా వేశారు. ప్రస్తుతం మూవీ చివరి షెడ్యూల్ ఖమ్మంలో ప్రారంభమైనట్టు చిత్రవర్గాలు చెబుతున్నాయి. అయితే.. ఈ షూటింగ్‌లో పవన్ పాల్గొంటారా లేదా అనేది తెలియాల్సివుంది. ఈ షెడ్యూల్‌తోనే షూటింగ్ పూర్తి కానుందని, ఆ తర్వాత పోస్ట్‌ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసి మేలో మూవీని రిలీజ్ చేయనున్నట్టు తెలుస్తుంది. ఇక నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో బాబీడియోల్, నోరా ఫతేహి, అనసూయ భరద్వాజ్ ఇతర పాత్రధారులు. 17వ శతాబ్దంలో మొఘల్ సామ్రాజ్యపు బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీ తెరకెక్కుతోంది.

## 'రాబిన్‌హుడ్'కి ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్

హీరో నితిన్ సమ్మర్ క్లీన్ ఫ్యామిలీ బ్లాక్ బస్టర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్ తో నిర్మించారు. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిథి పాత్రలో నటించారు. మార్చి 28న విడుదలైన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తో హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో సక్సెస్ ఫుల్ రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. రిలీజ్ అయిన మా రాబిన్ హుడ్ సినిమాకి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మేము రెండు థియేటర్స్ ని విజిట్ చేశాము. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. నితిన్ పెర్ఫార్మెన్స్‌తో పాటు వెన్నెల కిషోర్ రాజేంద్రప్రసాద్ ట్రాక్‌ని హిలేరియస్‌గా ఎంజాయ్ చేస్తున్నారు. అలాగే క్లైమాక్స్‌లో వచ్చే ఎమోషన్, ట్విస్ట్‌ల గురించి గొప్పగా మాట్లాడుతున్నారు. ఆడియన్స్ రియాక్షన్ చూస్తున్నప్పుడు చాలా హ్యాపీగా అనిపించింది. సినిమాని చిన్నపిల్లలు కూడా చాలా ఎంజాయ్ చేస్తున్నారు. వార్నర్ క్యామియోకి కూడా చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఆయన ఎంట్రీకి థియేటర్ అదిరిపోయింది. ఇది ఫ్యామిలీ అందరికీ నచ్చే సినిమా. ఈ ఉగాదికి చాలా మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ అవుతుంది. అందరూ థియేటర్స్‌కి వెళ్లి సినిమా చూడండి. ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు'అన్నారు.




## వేసవి ఎంటర్‌టైనర్ ఒక బృందావనం

కంటెంట్ బాగుంటే చిన్న సినిమా, పెద్ద సినిమా నూతన తారలు, క్రేజ్ ఉన్న తారలు అనే తారతమ్యాలు ఉండవు. ఈ మధ్య కాలంలో కేవలం కంటెంట్‌తోనే సూపర్‌హిట్‌గా నిలిచిన చిత్రాలు చాలా ఉన్నాయి. తాజాగా ఆ కోవలోకి చేరే చిత్రమే "ఒక బృందావనం". నూతన నటీనటులు బాలు, షిన్నోవాలతో పాటు శుభలేక శుధాకర్, అన్నపూర్ణమ్మ, శివాజీ రాజా, రూప లక్ష్మి, సాన్విత, కళ్యాణి రాజు, మహేంద్ర, డి.డి. శ్రీనివాస్ మరియు ఇతర సీనియర్ నటీనటులు ఈ చిత్రంలో నటించారు! బొత్స సత్య దర్శకత్వంలో కిషోర్ తాటికొండ, వెంకట్ రేగట్టే, ప్రహ్లాద్ బొమ్మినేని, మనోజ్ ఇందుపూరు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ " అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో రాబోతున్న చిత్రమిది. వినోదంతో పాటు మంచి అర్థవంతమైన సందేశాన్ని కూడా ఈ చిత్రంలో జోడించాం. నిర్మాణానంతర పనులు జరుపుకుంటోన్న మా చిత్రం ఆడియోను ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. త్వరలోనే ప్రమోషన్స్‌ను కూడా మొదలుపెట్టి మీ ముందుకు ట్రైలర్‌ను తీసుకవస్తాం. తప్పకుండా కొత్తదనం కోరుకునే ఆడియన్స్‌కు మా చిత్రం తప్పకుండా నచ్చుతుంది' అన్నారు. సినిమాటోగ్రాఫర్ రాజ్ కె నల్లి, ఎడిటర్లు తమ్మిరాజు మరియు సంతోష్ కామిరెడ్డి ప్రతి ఫ్రేమ్‌ను మెరుగుపరిచారు మరియు సంగీత దర్శకులు సన్నీ మరియు సాకేత్ ఆహ్లాదకరమైన సౌండ్‌ట్రాక్‌ను అందించారు.



## శివ శంభో చిత్ర యూనిట్ కి ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఈటల

అనంత ఆర్ట్స్ పతాకంపై బొజ్జ రాజగోపాల్, సుగుణ దోరవేటి నిర్మించిన సంగీత సాహిత్య విలువలు కలిగిన భక్తి ప్రధానమైన చిత్రం శివ శంభో ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు గౌరవ పార్లమెంటు సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ ప్రకటించారు. నర్సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం భారతీయ కళలైన సంగీతం సాహిత్యం నృత్యం ప్రధానాంశాలుగా కలిగిన సందేశాత్మక చిత్రమని ఇటువంటి చిత్రాలను ఉత్తమ అభిరుచి గల ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వాళ్ళందరికీ విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం తెలంగాణ ప్రజలకు అన్ని రకాల శుభాలను ఇవ్వాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అన్నారు. చిత్ర నిర్మాతల్లో ఒకరు, రచయిత, సంగీత దర్శకులు దోరవేటి మాట్లా డుతూ ఉత్తమాభిరుచి గల ప్రేక్షకులు తప్పకుండా తమ చిత్రాన్ని ఆదరిస్తారన్న విశ్వాసం ప్రకటించారు.



# మెగాస్టార్, అనిల్ రావిపూడి కాంబో ప్రారంభం



మెగాస్టార్ చిరంజీవి మరోసారి ఎంటర్‌టైన్మెంట్‌ని రీడిఫైన్ చేయడానికి స్టేజ్ సెట్ అయ్యింది. ఇండియన్ సినిమాలో లెజండరీ లెగసీకి పేరుగాంచిన చిరంజీవి, యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్‌టైనర్ల నుంచి ఎమోషనల్ డ్రామాల వరకు దాదాపు ప్రతి జానర్‌లో అద్భుతమైన విజయాలు సాధించారు. దశాబ్దాల కెరీర్‌లో ఎన్నో హిట్స్, లెక్కలేనన్ని అవార్డులు, తరాలను దాటిన అభిమానులని సొంతం చేసుకున్నారు. ఇప్పుడు, మెగాస్టార్ అంచనాలను మరింత పెంచే ఎక్సయిటింగ్ ప్రాజెక్టుల కోసం సిద్ధమవుతున్నారు. సోషియో-ఫాంటసీ విశ్వంభర విడుదలకు రెడీ అవుతుండగా, మెగాస్టార్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడితో కలిసి ఒక ఎక్సయిటింగ్ న్యూ ఎంటర్‌టైనర్ కోసం చేతులు కలిపారు. 8 చిత్రాలకు 8 బ్లాక్ బస్టర్లతో అద్భుతమైన విజయ పరంపరను కొనసాగించిన అనిల్ రావిపూడి..లేటెస్ట్ రిలీజ్ సంక్రాంతికి వస్తున్నాం భారీ విజయాన్ని సాధించడమే కాకుండా, రికార్డులను బద్దలు కొట్టి, 300 కోట్ల గ్రాస్‌ను దాటింది. మోస్ట్ ఎవైటెడ్ మెగా157ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మితా కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. చమెగా157 ప్రాజెక్ట్‌ను ఉగాది పండుగ సందర్భంగా అధికారికంగా పూజా కార్యక్రమంతో లాంచ్ చేశారు. ఇది చిత్రానికి గొప్ప ప్రారంభాన్ని సూచిస్తుంది. ఈ వేడుకకు విక్టరీ వెంకటేష్ క్లాప్ ఇచ్చారు, అల్లు అరవింద్ కెమెరా స్విచ్చాన్ చేశారు. లెజెండరీ దర్శకుడు కె. రాఘవేంద్రరావు ఫస్ట్ షాట్‌కు దర్శకత్వం వహించారు. స్టార్ నిర్మాతలు దిల్‌రాజు శిరీష్ స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగ వంశీ, యువి క్రియేషన్స్ విక్రమ్, దర్శకుడు వశిష్ట, శ్రీకాంత్ ఓదెల, బాబీ, శివ నిర్వాణ, వంశీ పైడిపల్లి, మైత్రి నవీన్ రవి, శిరీష్, అశ్వినిదత్, రామ్ ఆచంట, శరత్‌మరార్, విజయేంద్రప్రసాద్, కెఎస్ రామారావు, కెఎల్ నారాయణ, సురేష్ బాబు, వెంకట సతీష్ కిలారు, జెమిని కిరణ్, చుక్కపల్లి అవినాష్, జెమిని కిరణ్, నిమకాయల ప్రసాద్ వంటి చిత్ర పరిశ్రమకు చెందిన అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. హిలేరియస్ కామెడీ, ఫ్యామిలీ బేస్డ్ బ్లాక్‌బస్టర్‌లను రూపొందించే అనిల్ రావిపూడి, హ్యూమర్ అండ్ హై ఎనర్జీతో కూడిన యాక్షన్ కంప్లీట్ ఎంటర్ టైనర్ ని అందించడానికి సిద్ధమైయ్యారు. చిరంజీవిని ఫ్రెష్ అండ్ డైనమిక్ అవతార్‌లో ప్రెజెంట్ చేసే అద్భుతమైన స్క్రీన్‌ప్లేని స్వయంగా రాశారు అనిల్ రావిపూడి. నవ్వులు, భావోద్వేగాలను బ్లెండ్ చేసి మెమరబుల్ ఎంటర్ టైనర్ ని అందించబోతున్నారు. ఇందులో శంకర్ వరప్రసాద్ అనేది మెగాస్టార్ చిరంజీవి పాత్ర పేరు.

## అగ్ర నిర్మాణ సంస్థల్లో తెలుగమ్మాయి



తెలుగు సినీ పరిశ్రమలో తెలుగు అమ్మాయిలకి అవకాశాలు రావడమే పెద్ద విడ్డూరంగా భావిస్తుంటారు ప్రేక్షకులు. వాస్తవానికి అది నిజం కూడా. అందం, అభినయం ఉన్నప్పటికీ ఎందుకో చాలామంది తెలుగమ్మాయిలు హీరోయిన్లుగా రాణించలేకపోయారు. అయితే కొంతమంది తెలుగు అమ్మాయిలు కష్టపడి పనిచేసి అవకాశాలు పొందడమే కాకుండా తక్కువ సమయంలో స్టార్స్‌గా కూడా ఎదిగారు. అలాంటి అతి తక్కువ మంది హీరోయిన్లలో వైష్ణవి చైతన్య కూడా ఒకరు అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. కెరీర్ ప్రారంభంలో 'లవ్ ఇన్ 143 అవర్స్' 'ది సాఫ్ట్‌వేర్ డెవలపర్' 'అరెరె మానస' 'మిస్సమ్మ' వంటి షార్ట్ ఫిల్మ్ తో నటిగా గుర్తింపు తెచ్చుకున్న వైష్ణవి... అటు తర్వాత 'అల వైకుంఠపురములో' 'వరుడు కావలెను' వంటి క్రేజీ సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసే అవకాశం దక్కించుకున్నారు. ఆ సినిమాల్లో చేసినవి చిన్న పాత్రలే అయినప్పటికీ వాటితో కూడా యూత్ ను మెప్పించారు. అందువల్ల 'బేబీ' సినిమాలో వైష్ణవికి మెయిన్ హీరోయిన్ ఛాన్స్ వరించింది.

## తెలుగు రాష్ట్రాల్లో సూపర్‌హిట్ టాక్ తో 'మ్యాడ్ స్క్వేర్'

తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూసిన 'మ్యాడ్ స్క్వేర్' సినిమా థియేటర్లలో అడుగుపెట్టింది. బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్ గా రూపొందిన 'మ్యాడ్ స్క్వేర్'లో నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించారు. ఈ



చిత్రానికి సూర్యదేవర నాగవంశీ సమర్పకులు. భీమ్స్ సిసిరోలియో పాటలను స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం, నేడు(మార్చి 28) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వులు పూయిస్తున్న ఈ చిత్రానికి మొదటి షో నుంచే విశేష స్పందన లభిస్తోంది. మొదటి భాగానికి రెట్టింపు వినోదం 'మ్యాడ్ స్క్వేర్'లో ఉందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. దీంతో షో షోకి వసూళ్లు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించిన చిత్ర బృందం, తమ ఆనందాన్ని పంచుకుంది. చిత్ర సమర్పకులు సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "మా మ్యాడ్ స్క్వేర్ సినిమా తెలుగు రాష్ట్రాలలో ఉదయం 8 గంటల షోతో మొదలై, సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకుంది. అన్ని షోలు హౌస్ ఫుల్ అవుతున్నాయి. భారీ ఓపెనింగ్స్ వస్తున్నాయి. కొన్ని ఏరియాల్లో మ్యాడ్ క్లోజింగ్ కలెక్షన్స్, మొదటిరోజే మ్యాడ్ స్క్వేర్ కి వచ్చే అవకాశముంది. మేము ముందు నుంచి చెబుతున్నట్టు, ప్రేక్షకులను నవ్వించడమే లక్ష్యంగా ఈ సినిమాని రూపొందించాము. ఆ విషయంలో విజయం సాధించాము. ఈ వేసవిలో ప్రేక్షకులు మా సినిమా చూసి బాగా నవ్వుకోవాలని కోరుకుంటున్నాము. కుటుంబ ప్రేక్షకులకు కూడా ఈ సినిమా బాగా నచ్చుతుంది" అన్నారు.

## 'నా నీడ వెళుతుందా' లిరికల్ వీడియో

సువిక్షిత్ బొజ్జ, గీతిక రతన్ జంటగా నటిస్తున్న చిత్రం 'దూరదర్శని'. కార్తికేయ కొమ్మి దర్శకుడు. వారాహ మూవీ మేకర్స్ పతాకంపై బి.సాయి ప్రతాప్ రెడ్డి, జయ శంకర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. 1990వ నేపథ్యంలో అందరి హృదయాలను హత్తుకునే ప్రేమకథగా ఈ చిత్రం రూపొందుతుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం టైటిల్ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి 'నా నీడ వెళుతుందా' అనే లిరికల్ వీడియోను సుప్రీమ్ హీరో సాయిధరమ్ తేజ్ నటించిన విరూపాక్ష చిత్రంతో బ్లాక్‌బస్టర్ హిట్‌ను అందుకుని, ప్రస్తుతం యువ సామ్రాట్ నాగచైతన్యతో ఓ ప్రతిష్టాత్మక చిత్రాన్ని తెరకెక్కిస్తున్న కార్తీక్ దండు విడుదల చేశారు. అనురాగ్ కులకర్ణి, సునీత ఆలపించిన ఈ బ్యూటిఫుల్‌సాంగ్‌కు నారాయణ ఆవుల సాహిత్యం అందించారు. ఆనంద్ గుర్రాన బాణీలు సమకూర్చారు. దర్శకుడు మాట్లాడుతూ "ఈ సినిమా అందరిని 90వ దశకంలోకి తీసుకెళ్లి మీ జ్ఞాపకాల్ని గుర్తుకు తెస్తుంది. అందరికి వాళ్ల వాళ్ల ప్రేమకథలు కూడా గుర్తుకు వస్తాయి. తాజాగా విడుదలైన ఈ లిరికల్ వీడియో అందరి హృదయాలకు హత్తుకుంటుంది.



## మంగపతికి మెగా ప్రశంసలు



హీరో నాని నిర్మాణంలో వచ్చిన "కోర్టు" సినిమా తెలుగు సినిమా ప్రియులకు ఒక విభిన్నమైన అనుభవాన్ని అందించింది. జగదీష్ అనే కొత్త కుర్రాడి దర్శకత్వంలో రూపొందించిన ఈ సినిమాలో ప్రియదర్శి, రోషన్, శ్రీదేవి కీలక పాత్రలలో కనిపించారు. అలాగే సీనియర్ నటుడు శివాజీ మరో కీలక పాత్రలో మెరిశారు. ఈ చిత్రంలో శివాజీ పోషించిన మంగపతి పాత్ర ప్రేక్షకులను ఆశ్చర్యపరిచి, ఆకట్టుకుంది. నెగిటివ్ షేడ్స్ ఉన్న ఈ పాత్రలో శివాజీ కేవలం నటించలేదుుఆ పాత్రలో జీవించారు. తన కుటుంబానికి చెందిన ఒక అమ్మాయి జోలికి వచ్చాడని చందు అనే కుర్రాడిని ఇబ్బంది పెట్టే ఈ పాత్రలో ఆయన చూపించిన తీవ్రత, ఫెరోషియస్ నటన అందరి మనసులనూ ఆకర్షించింది. ఈ పాత్ర ద్వారా శివాజీ తన నటనా ప్రతిభకు మరోసారి తార్కాణం చాటారు. నిజానికి మంగపతి పాత్ర ఒక సాధారణ విలన్ పాత్ర కాదుుఅది ఒక సంక్లిష్టమైన, మల్టీఫేస్డ్ ఎమోషన్స్‌తో కూడిన పాత్ర. శివాజీ ఈ పాత్రకు ప్రాణం పోశారు. ఆయన చూపుల్లోని కోపం, మాటల్లోని ఆధిపత్యం, చేష్టల్లోని దౌర్జన్యంఇవన్నీ కలిసి మంగపతిని తెరపై ఒక శక్తివంతమైన పాత్రగా నిలబెట్టాయి. చందుని ఇబ్బంది పెట్టే సన్నివేశాల్లో ఆయన చూపించిన నటన ప్రేక్షకులను ఒక్కసారిగా ఆ పాత్రను ద్వేషించేలా, అదే సమయంలో ఆ నటనను మెచ్చుకునేలా చేసింది.

## 'అర్జున్ S/O వైజయంతి' ఫస్ట్ సింగిల్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఇటీవలే రిలీజ్ చేసిన టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేయబోతున్నారు. ఈ సినిమా ఫస్ట్ సింగిల్ నయాల్ది సాంగ్‌ని మార్చి 31న రిలీజ్ చేస్తున్నారు. కళ్యాణ్‌రామ్ స్టన్నింగ్ క్లాస్ లుక్‌లో, ఉర్రూతలూగించే మాస్ డ్యాన్స్ చేస్తూ కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. బ్యాక్‌డ్రాప్‌లో కార్నివాల్ వాతావరణం, డ్యాన్స్ ట్రూప్ పండుగ వైబ్ ని పెంచుతోంది. నాయల్ది మాస్ డ్యాన్స్ నంబర్ అని పోస్టర్ సూచిస్తోంది. ఈ సినిమా కోసం అజనీష్ లోక్‌నాథ్ బ్లాక్ బస్టర్ ఆల్బమ్ కంపోజ్ చేశారు. ఈ చిత్రంలో సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044